నవతెలంగాణ

వరంగల్

1

గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

మేడారంలో మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా



- నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రక్తదానం మరొకరికి ప్రాణదానం : ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-ఖానాపురం



రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసిన వాళ్ళమవుతామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు బుధరావుపేటలో కాంగ్రెస్‌యూత్ ఆధ్వర్యంలో తలాసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కాంగ్రెస్ యూత్ సభ్యులు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకి శాలువా కప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎఱ్ఱ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఎంపీటీసీ మూడుపూల్‌సింగ్ తదితర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించడానికి కలిసి రావాలి

- **ప్రాంతీయ పార్టీలకు బీవీ.రాఘవులు పిలుపు**





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో బీజేపీని ఓడించడానికి కలిసిరావాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఐటీయూ మాజీ ప్రధాన కార్యదర్శి బీవీ. రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండలో సీఐటీయూ ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా పబ్లిక్‌గార్డెన్‌లోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో బహిరంగసభ జరిగింది. ఈ సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ ఒకటని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తుంటే, కాంగ్రెస్, బీజేపీ ఒకటని బిఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి మాటలను బట్టి వీరందరూ ఒక్కటేనని అనుకోవాలా ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌గాని, కాంగ్రెస్ గాని కేంద్రంలో బీజేపీని ఓడించడమే ధ్యేయమని చెబుతున్నాయని గుర్తుచేశారు. అదే ఈపార్టీల కర్తవ్యమైతే ప్రాంతీయ పార్టీలన్నీ బీజేపీని ఓడించడానికి కలిసి రావాలన్నారు. అదేవిధంగా దేశంలో ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ కూడా వుందని, ఈ కూటమి బీజేపీని ఓడించడానికి ఏర్పడిందన్నారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పాల్గొని చిత్తశుద్ధిని చాటాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 రోజులు అంగన్‌వాడీలు సమ్మె చేస్తే అక్కడి ప్రభుత్వం ఎస్మా ప్రయోగించిందన్నారు. కార్మిక పోరాటాలను అణిచివేస్తే ఏ గతి పట్టిందో బిఆర్ఎస్ ఓటమిని చూసి తెలుసుకోవాలన్నారు. 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోరాటమే సమస్యలకు పరిష్కారం : ఎఆర్ సింధు

పోరాటమే సమస్యలకు పరిష్కారమని సిఐటియు ఆలిండియా కార్యదర్శి ఎఆర్ సింధు అన్నారు. తెలంగాణ గడ్డ ఉద్యమాలకు నెలవని, ఇక్కడి కార్మికుల పోరాటం వల్లే బిఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ప్రభుత్వాల నిర్బంధాన్ని ఎదిరించి మీరంతా భూపోరాటం చేస్తున్నారని, మీకు ఎప్పుడు ఎఱ్ఱజెండా అండగా వుంటుందన్నారు. ఈనెల 16న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెల్లో మనమంతా రోడ్లపైకి వచ్చి సమ్మె జయప్రదంచేసి ప్రధానిమోదీని రోడ్డుపైకి దించాలన్నారు.

బీజేపీని ఓడించాలి : చుక్క రాములు

మతం పేరుతో మనల్ని విడదీస్తున్న బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. రోజు వేతనం రూ.178 ఇస్తే సరిపోతుందని ప్రధాని మోదీ చెబుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల పెరుగుదల నేపథ్యంలో నెలకు రూ.26 వేల కనీస వేతనమిస్తే తప్ప బతికే పరిస్థితి లేదన్నారు. నాడు సీఎం కేసీఆర్ కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అవలంభించారని గుర్తుచేశారు. ఆర్టీసి కార్మికులు సమ్మె చేసినా, మున్సిపల్ కార్మికులు సమ్మె చేసినా అణిచివేత ధోరణి అవలంభించారన్నారు. కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం ఎఱ్ఱజెండా నేనన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు ఆలిండియా కోశాధికారి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, రాగుల రమేష్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి, ఎస్. రజిత, బొట్ల చక్రపాణి, ఎం.చుక్కయ్య, సారంపల్లి వాసు దేవరెడ్డి, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, ముక్కెర రామస్వామి, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సహకారంతో అభివృద్ధి : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

సర్పంచుల సమన్వయ పాలనతో మండల నలుమూలల అభివృద్ధి చేసుకున్నామని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఏర్పాటు చేసిన సర్పంచుల ఆత్మీయ వీడ్కోల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాలలో సర్పంచులు చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఉన్నతాధికారులతో ప్రజాప్రతినిధులతో సమన్వయంగా నడిచి అన్ని గ్రామాల్లో అభివృద్ధి సాధించుకున్నామని అన్నారు. అనంతరం గత ఐదేళ్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాస ప్రవీణ్ మాట్లాడుతూ.. సర్పంచులు గ్రామాల్లో పనిచేసి ఎంబిలు రికార్డ్ అయి నిధుల లేమితో బిల్లులు ఆగిపోయాయని అన్నారు. సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక అధికారి పాలనలో కూడా పెండింగ్లో ఉన్న సర్పంచ్ల బిల్లులను విడుదల చేయాలని వారు సభాముఖంగా కోరారు. ఐదు సంవత్సరాల కాలంలో సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం ఎంపీపీ మండలంలోని 20 గ్రామ పంచాయతీల సర్పంచులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాని, ఎంపిఓ పసరగొండ రవి, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పృథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనరసయ్య, జెడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపీటీసీ షేక్ మస్తాన్, పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, రాంబాబు, రజిత, అబేద బేగంలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన ఆలయాలు

నవతెలంగాణ-రాయపర్తి



గ్రంథాలయాలు విజ్ఞాన, వికాస ఆలయాల ని ఎస్ఆర్ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదె హేమలత రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని పంచే భండాగారాలు, ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలాయాలు గ్రంథాలయాలు అని వ్యాఖ్యానించారు. కంప్యూటర్ యుగంలో కూడా పుస్తక పఠనంపై యువత మొగ్గు చూపాలన్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైన నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతున్నది కానీ పుస్తక పఠనంలో ఉన్న తృప్తి కంప్యూటర్ సెర్చింగ్‌లో ఉండదని స్పష్టం చేశారు. సాంకేతిక ఎంత పెరిగినా ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత కాదనలేదనిదని వివరించారు. పుస్తక పఠనానికి ఉన్నంత ప్రాధాన్యత మరేదేనికి లేదంటారు. అలాంటి పుస్తక పఠనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ లక్కం సురేష్, ఎంపీటీసీ రజిత వీరస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్, సంతోష్ రెడ్డి, ఎలుకపెల్లి రాణి రాజు, సంధి అమ్మిరెడ్డి, గ్రామ పెద్దలు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పత్తిపాక లోని ఎస్సీ కాలనీలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్డును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం దళితవాడలో ప్రాధాన్యతనిచ్చి రూ.5లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభం సంతోషంగా ఉందన్నారు. గ్రామ సర్పంచ్ లావుడ్యా సరితాతిరుమల్, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి శ్రీనివాస్రావు, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కొల్లి సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ బోడ సురేష్, వార్డు సభ్యులు అనూష మోహన్, రమా సురేష్, సావిత్రి రమేష్, వనిత వాచ్య, ఈదునూరి రజిత రాము, కోఆప్షన్ సభ్యులు గోపి, సామ్య, రమ పాల్గొన్నారు.

విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ఉపాధ్యాయులు విధిగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు చేసుకోవాలని మండల పిఆర్టియు అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 6న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చివరిరోజు అవుతుంది కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విధిగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు క్యాంపెయిన్ ప్రారంభించి సుమారు 200 మంది ఉపాధ్యాయులకి ఓటరు నమోదు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయులు కృష్ణమూర్తి, కుమారస్వామి, వాసంత, సుధాకర్‌రావు, బిక్షపతి, చంద్రశేఖర్, ఈశ్వర్, శ్రీధర్ బాబు, బద్రీనాథ్, సునీత, శ్రీమాతా, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంను అడ్డుకోవడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రొఫెసర్ కోదండరాం ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం రాజకీయ కుట్రలో ఒక భాగమేనని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా నాయకులు ఎలిశాల రాజేష్ అన్నారు.మండల కేంద్రం లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గవర్నర్ కోటాలో తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం ను ఎమ్మెల్సీగా నియామకం చేసిన సందర్భంలో ప్రమాణ స్వీకార సమయానికి మండలి చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఆడిన డ్రామాలో భాగమేనన్నారు. బీఆర్ఎస్ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

పరిష్కారం దిశగా జీడబ్ల్యుఎంసీ రెవెన్యూ సమస్యలు



నవతెలంగాణ-వరంగల్

టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమ స్యలు త్వరగా పరిష్కారం అవుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టాక్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నగరానికి చెందిన ప్రజలు టాక్స్ సంబంధమైన అంశాలు, టాక్స్ సవరణ, వీ ఎల్ టి టాక్స్ నుండి ఇంటి నంబరు మార్చుకోవడం, ఇంటి పన్ను సవరణ,ఇంటి యజ మాని పేరు మార్చుకోవడం, ఇంటి నంబర్ సంబంధిత సమస్యలను పరిష్కరించు కోవచ్చు నని, అంతే కాకుండా ఆన్‌లైన్ సేవలు అన్ని సీడీఎంఏ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అట్టి సేవలు కుడా పొందవచ్చునని, పన్నుల సంబంధ అంశాలు పరిష్కారం కావడానికి ఇదొక్క చక్కని వేదికని, ఇట్టి సదవకాశాన్ని నగర పౌరులు విని యోగించుకోవాలని ఒక వైపు అధికారులు చెప్ప డం విశేషం. ఫిబ్రవరి-మార్చి మాసం రాబోతుందని, మునిసిపల్ చట్టం ప్రకారం జూన్-డిసెంబర్ మధ్యకాలంలోనే ప న్నులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నల్లాపన్నులు, ఆస్తిపన్నులు,ట్రేడ్ లైసెన్స్ లు ఉన్న కమర్షియల్ షాపులు వెంటనే పన్నులు చెల్లించి బల్దియా కు ఆర్థిక తోడ్పాటు అందించాలని అధికారులు ఆకాంక్షించారు. మేళా యందు 13 మంది వివిధ రెవిన్యూ సంబంధ అంశాల పరిష్కారం పై దరఖాస్తులు అందజేశారని,అట్టి ఫిర్యాదు లను రెవెన్యూ సిబ్బంది కి అందజేసి వారం లోగా పరిష్కారం అవుతుందని,అధికారులు చెప్పిన ప్పటికీ ప్రజల్లో మాత్రం సమస్య పరిష్కారం అవుతదో లేదో అనే సందిగ్ధత నెలకొంది. ఏది ఏమైనప్పటికీ రెవిన్యూ పన్నుల సమస్యలు పరిష్కారం కావాలని పలువురు కోరుతున్నారు

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి :

భూక్యా విజయ్ కుమార్, 40 వ డివిజన్



రెవెన్యూ సంబంధిత సమస్యలు రెవెన్యూ మేళా నిర్వహిస్తున్నారు. చాలా మంది కి ఇంటి పన్ను లో పలు సమస్యలు చాలా మందికి ఉన్నాయి. నల్ల లేకున్నా నల్లా పన్ను వస్తున్నది అలాంటి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

25 శాతం ఫెనాల్టీని రద్దు చేయాలి :

నాగుల సదానందం నయీమ్ నగర్



ఇంటి నంబరు తీసుకుంటే డివేశన్ పేరుతో 25 శాతం పెనాల్టీ ద్వార రూ. 45 వేల ఇంటి పన్ను వచ్చింది. రెవెన్యూ మేళా లో ఇంటి పనుల సవరణ చేస్తామని అధికారులు చెప్తే బల్దియా కార్పొరేషన్ కు రెవెన్యూ మేళాకు వచ్చాము ఇక్కడికి వచ్చి చూసే సరికి 25 శాతం పెనాల్టీ ఇక్కడ పరిష్కారం కాదని అంటున్నారు. 25శాతంపెనాల్టీ సమస్యను పరిష్కరించాలి.

రెవెన్యూ మేళా ప్రజలకు మేలు : అనీసూర్ రషీద్, అదనపు కమిషనర్



రెవెన్యూ సంబంధ సమస్యలు వల్ల చాలామంది ఇంటి పనులను కట్టని పరిస్థితి ఉన్నది అనుకొని కమిషనర్ ఆదేశాల మేరకు రెవిన్యూ మేళాను నిర్వహించాము. ఇంటి నెంబర్ తీసుకునే క్రమంలో 25 శాతం పెనాల్టీ పడిన బాధితులు సుమారు 4800 మంది ఉన్నారు.ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లినం, ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకుంటేనే 25 శాతం పెనాల్టీ సమస్య పరిష్కారం అవుతుంది.

అనుమతి లేకుండా వెంచర్ చేస్తే చర్యలు



నవతెలంగాణ-నర్సంపేట

అనుమతి లేకుండా వెంచర్ చేస్తే నిబంధనలు అనుసరించి చర్యలు చేపట్టాల్సి వస్తుందని మండల పంచాయతీ అధికారి సునిల్ కుమార్ అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో వీఎస్ఆర్ ఐటీఐ కళాశాల సమీపంలో వెలిసిన అనుమతి లేని వెంచర్‌ను ఎంపీవో సునిల్ కుమార్, సర్పంచ్ కొడారి రవి, పంచాయతీ కార్యదర్శి వీరేష్ సందర్శించారు. అనుమతి లేకుండా వెంచర్ చేసి ప్లాట్‌లను విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని వెంచర్ యజమాని రాకేష్‌ను హెచ్చరించారు. నాలా అనుమతిని తీసుకోవడమే కాదనీ, డీటీసీపీకి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసి తదుకనుంగా వెంచర్‌లో గ్రీన్ ల్యాండ్ కేటాయించి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. వెంచర్‌లో రోడ్లు, విద్యుత్, త్రాగు నీటి, డ్రైయినేజీ వంటి మౌళిక వసతులు అభివృద్ధి చేపట్టిన తదుపరి పూర్తి స్థాయి అనుమతులు ఇవ్వబడుతాయని అప్పటి వరకు ప్లాట్‌లను విక్రయించొద్దన్నారు. లేనిపక్షంలో నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. వీఎస్ఆర్ ఐటీఐ కళాశాలకు చెందిన ఐదేండ్ల ఇంటి పన్ను బకాయి చెల్లించాలని నోటీసు జారీ చేశారు. నిబంధనలను అనుసరించి దరఖాస్తు చేసి అనుమతి తీసుకుంటానని యజమాని రాకేష్‌రెడ్డి అధికారులకు సంజాయిషీ ఇచ్చారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభ కమిటీని బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహిం చారు. మండల అధ్యక్షుడిగా బి.వెంకటేశ్వర్‌రావు (కొత్తూరు పాఠశాల), ఉ పాధ్యక్షుడిగా సంతోష్ (కేశవపురం), ఉపాధ్యక్షుడిగా డి.దయ(రాజునాయక్ తండా), ప్రధాన కార్యదర్శిగా జి మల్లేశం (గట్టికల్), కోశాధికారిగా కృష్ణమూర్తి (తిర్మలాయపల్లి పాఠశాల), కార్యదర్శులుగా శశిధర్, హరిజ, వెంకటరమణ, రవీందర్, జోష్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ 2023-2024 సంవత్సరానికిగాను పనిచేస్తుందని వివరించారు.

జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టు

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర విజ్ఞా పరిశోధన, శిక్షణ సంస్థ, తెలంగాణా సోషల్ స్టడీస్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి తెలిపారు. టాలెంట్ టెస్టును జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు రాయవచ్చని వరం గల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటుల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 100 మార్కులకు గాను మల్టీపుల్ చాయిస్ విధానంలో పరీక్ష ఉంటుందని తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు మీడియంల వారిగా విజేతలకు ప్రథమ బహుమతికి రూ.1516లు, ద్వితీయ రూ.1016లు, తృతీయ రూ.516లు నగదుతో పాటు షీల్డులు, మెరిట్‌సర్టిఫికెట్స్ అందజేయబడతాయన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా డీఈఓ వాసంతి, పరీక్షల విభాగం అధిపతి క్రిష్ణమూర్తి, అకాడమిక్ మానిటర్‌గా ఆఫీసర్ సారయ్య, జీసిడి ఓ.ఫ్లారెన్స్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

గైర్హాజరైన సర్పంచ్‌లను పట్టించుకోవాల్సిన అవసరంలేదు

- **గ్రామాల్లోని పెండింగ్ బిల్లుల నివేదిక జాప్యంపై ఎంపీడీవో, ఏఈలపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం**





నవతెలంగాణ-గీసుగొండ

అంగరంగ వైభవంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి కొందరు పెద్ద మనుషుల మాటలు విని హాజరుకాని సర్పంచుల పట్టించుకోవాల్సిన అవసరం లేదని రేవూరి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమగాని సౌజన్య అధ్యక్షతన సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 21 గ్రామాలకు సర్పంచ్‌లు వుండగా అందులో 12 మంది సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచులను ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను ప్రధానం చేశారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మండలంలో మొత్తం రూ.19 కోట్ల పెండింగ్ బిల్లు ఉండగా 10 కోట్లు పనులు పూర్తయి బిల్లులు రాక సర్పంచులు ఆవేదన గురవుతున్నారు. వారికి త్వరలో బిల్లులుపడేలాచర్యలు తీసుకుంటానన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొందరు ఆరు గ్యారెంటీ ల గురించి అడుగుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారెంటీ లను క్రమక్రమంగా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తుందని ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన ప్రజలను కోరారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో మొత్తం 45 వేల కోట్ల పనులు పూర్తి చేసుకున్న బిల్లులే మంజూరు కాక పెండింగ్‌లో ఉన్నాయని ఆయన అన్నారు. ఆయన సర్పంచుల బిల్లుల గురించి సమాచారం సంబధిత ఏఈని అడగగా అతను అసంతృప్తిగా సమాచారం ఇవ్వడంతో ఎంపీడీవో, ఏఈల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, తహశీల్దార్ రియజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, చంద్రయ్యపల్లె సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్, గోనె మల్లారెడ్డి, అల్లం బాల్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల వివాహానికి త్వరలో తులం బంగారం

సంగెం : కొత్తగా పెళ్లైన ఆడబిడ్డలకు త్వరలో రూ.1 లక్షతో పాటు10 గ్రాముల బంగారం అదనంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోతోందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 34 మంది లబ్ధిదారులకు 34 లక్షల 39 వేల 44 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ఒక వరం అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్న పేద ఇంటి ఆడపడుచుల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను చెల్లించడం జరుగుతున్నదని అన్నారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ఆరు నూరైనా అమలు చేసి తీరుతామని ఈ ప్రభుత్వం ఉంటుందోనని కొందరు అంటున్నారని ఐదు సంవత్సరాలు విజయవంతంగా సుపరిపాలన అందించి ప్రజల మన్ననలను పొందుతుందని జోష్యం చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు ఏ స్థాయిలో నిర్మాణాలు ఉన్నాయో వివరాలు సేకరించాలని అధికారులను కోరడం జరిగిందని వివరాలు ఆధారంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, యంపిపి కందగట్ల కళావతి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, మల్లయ్య, తహసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం ఫిబ్రవరి 01, 2024 www.navatelangana.com

సర్పంచ్‌ల సేవలు గొప్పవి : జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

గ్రామాల్లో సర్పంచులు చేసిన సేవలు గొప్పవి అని హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లకాలంలో సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కరోనాకాలంలో ప్రజలకు ఆత్మవిశ్వాసం కల్పించారన్నారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ నాగరాజ్, ఏఈ రాజ మలారెడ్డి, ఏపీఓ కుమారస్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుడెల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్



నవతెలంగాణ-హన్మకొండ

పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోరిక రమేష్, పశ్చిమ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్‌లు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గద్దర్‌జయంతి వేడుకలను నిర్వహించారు. గద్దర్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై పాటని పోరుబాటగా మలుచుకుని పోరాడిన పోరాట యోధుడు గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన పోరాటంలో గద్దర్ పాటకు ప్రముఖ స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, వెన్నె కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పొలపల్లి రామ్మూర్తి, సురాసి మహేష్, ఇజ్జగిరి భీమ్‌రాజ్, మాలకుమ్మరి పరుశ రాములు యువజన నాయకులు మంద చంటి, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, బిసుపాక శివ, రిపిక రాజ్ కుమార్, మాదాసి వసంత్, మార్త రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న ఔషదాలు సీజ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అధిక ధరలకు విక్రయిస్తున్న ఔషధాలను అధికారులు సీజ్ చేశారు. హనుమకొండలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించా రు. కోరియోనిక్ గోనడోట్రోపిన్ ఇంజక్షన్ (ఐపీ 2000 ఐయు) ఔషధాన్ని మహిళల గైనిక్ సంబంధిత వ్యాధులు, ఐఎఫ్‌వి పద్ధతులకు వినియోగిస్తారని, కేంద్ర ప్రభుత్వ జాతీయ ఫార్మాస్యూటికల్ దీని ధర 2013లో రూ.343.64గా నిర్ణయించిందన్నారు. కాగా తయారీ కంపెనీ రూ. 598.16 ధరను ముద్రించి, ఒక్కోసీసాపై అదనంగా రూ.231.29 వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రూ.32,945 విలువైన ఔషధాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఔషధ నియంత్రణశాఖ డిప్యూటీ డైరెక్టర్ సి.రాజవర్ధన్‌చారీ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అరవింద్ పాల్గొన్నారు.

కేయూలో పోలీస్ అభ్యర్థులకు సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాల్లో కాకతీయ విశ్వవిద్యాలయ ఫ్రీ కోచింగ్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 69 మంది కానిస్టేబుల్స్ ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జేఎల్ఎం ఒకరు ఎన్నికైనట్లు కోచింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ టీ.నాగయ్య తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయ ఫ్రీ కోచింగ్ సంచాలకులు డాక్టర్ నాగయ్య అధ్యక్షతన భౌతిక శాస్త్ర సెమినార్ హాల్లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌లాల్ హాజరై విద్యార్థులను అభినందించారు. శ్రావణి పూజ, అజయ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఎన్నికయ్యారని ప్రస్తుతం శిక్షణలో ఉన్నారని, మరో 30మంది కానిస్టేబుల్ అభ్యర్థులు,ఒకరు జేఎల్ఎం అభ్యర్థి సెట్ యూజీసీ నెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు ఈ సమావేశానికి హాజరయ్యారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ పోలీస్ లు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమానికి ఫిజిక్స్ విభాగ అధిపతి ఆచార్య శ్రీలత, ఆచార్య మంజుల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య తిరుమలా దేవి, డాక్టర్ చిలువేరు రాజకుమార్, డాక్టర్ ఆశీర్వాదం, హిమబిందు భవాని, మానస, రాకేష్, తేజస్విని, సందీప్, రమ్య, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-హన్మకొండ



తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమను కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుల నిరాదరణతో చేనేతరంగం మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వ్యవసాయం తర్వాత రెండవ ఉపాధి రంగంగా ఉన్న చేనేత పరిశ్రమను రక్షించడంలో కార్మికులను ఆదుకోవడంలో పాలకులు విఫలమైనందుననే చేనేత కళ అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కార్మికులు పనులులేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాల పాలక వర్గాలకు ఎన్నికలు నిర్వహించకుండా సహకార వ్యవస్థస్ఫూర్తినే దెబ్బ తీసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగంపై దృష్టి సారించి వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, రానున్న రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించి చేనేతల సంక్షేమం, అభివృద్ధికి చేయూతనందించాలన్నారు. సహకార సంఘాల దగ్గర, మాస్టర్ వీవర్స్ వద్ద పేరుకుపోయిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయించాలని, సహకారసంఘాలతో పాటు కార్మికుల రుణాలను మాఫీచేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.

సిరిసిల్లలో పవర్‌లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కార్మికులకు పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి చేనేతలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

అడ్డుకునేవారు ప్రజలకు శాశ్వతంగా దూరమే

- పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి లో అడుగుపెట్టకుండా అడ్డుకుంటే తెలంగాణ ప్రజల విశ్వాసం శాశ్వతంగా కోల్పోతారని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో పాస్‌ఆధ్వర్యంలో రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండ రాం నియామకాన్ని అడ్డుకునే కుట్రలను వ్యతిరేకిస్తూ పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీల భర్తీ మొదటి నుంచి వివాదాలకు దారితీయడానికి బీఆర్ఎస్ పార్టీ వైఖరి కారణమన్నారు. చేసిన తప్పును సరిదిద్దుకోకుండా కుళ్ళ, కుతంత్రాలు చేసి అపఖ్యాతి మూటకట్టుకోవద్దని, నాలుగురోజులు ఆగితే న్యాయాన్యాయాల పోరులో ధర్మమే గెలుస్తుందని స్పష్టం చేశారు. దీనికి ఎవరిని నిందించాల్సిన పనిలేదని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వి.శివనాగయ్య, డాక్టర్ జి.శంకర్, పి.వెంకన్న, ఎస్.శివకృష్ణ, ఎస్.సాయిప్రమోద్, ఏ అన్న పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాల ప్రారంభోత్సవంలో గందరగోళం



- పంచాయతీ కార్యదర్శిపై ఎమ్మెల్యే ఆగ్రహం
- నూతన భవనాలను ప్రారంభించిన సర్పంచులు
- ప్రారంభించిన వాటిని మళ్లీ ప్రారంభించిన కౌశిక్ రెడ్డి
- గ్రామ ప్రథమ పౌరుడు అర్హుడు కాదా ? : సర్పంచ్

నవతెలంగాణ-కమలాపూర్

నూతన భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, సర్పంచుల మధ్య వివాదంచోటు చేసుకుంది. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలతోపాటు మహిళాస్వశక్తి భవనాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రారంభించాల్సి ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన రద్దు కావడంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శంభునిపల్లి, కన్నూరు, దేశరాజుపల్లి నూతన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రారంభం చేయగా కానిపర్తి, మాదన్నపేట గ్రామాల సర్పంచ్‌లు చరణ్‌పటేల్, మాట్ల రవీందర్ మహిళా స్వశక్తి భవనంతో పాటు నూతన గ్రామపంచాయతీలను ప్రారంభించారు. దీంతో పంచాయతీ కార్యదర్శులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం చేశారు.

వివరాల్లోకి వెళితే సర్పంచుల పదవీకాలం నేటితో ముగుస్తున్నందున నిర్మాణం పూర్తయిన నూతన గ్రామపం చాయతీ భవనాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాకముందే సర్పంచ్ పంచాయతీ కార్యదర్శితో కలిసి ప్రారంభించడంపై సర్వత్రా చర్చాంనీయాంశ మైంది. మండలంలో గత ప్రభుత్వం హయాంలో కేటాయించిన నిధులతో నిర్మాణం పూర్తయిన గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించాల్సి ఉండగా అనివార్య కారణాలతో తన పర్యటన రద్దుకావడంతో, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించాల్సిన భవనాలను కానిపర్తిలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తాను రాకముందే ప్రారంభించడం ఏంటని పంచాయతీ కార్యదర్శిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత రెండు రోజుల క్రితమే సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ సరిగా పాటించాలని అధికారులను హెచ్చరించినప్పటికీ ఎమ్మెల్యే మాటలను పెడచెవిన పెట్టడంపై రాజకీయంగా దుమారం రేగుతుంది. కాగా ప్రారంభించిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మళ్లీ ప్రారంభించారు. కానిపర్తిలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనంతో పాటుగా మహిళ సంఘం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాక ముందే సర్పంచ్ మాట్ల రవీందర్, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించడంపై ఎమ్మెల్యే తీరుపై సర్పంచ్ స్పందించారు.

ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి పాడి కౌశిక్ రెడ్డి పర్యటన వివరాలు తెలియదని, ప్రారంభోత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నారని అధికారులు తెలిపారని నేడు ఉదయం కొన్ని అనివార్య కారణాల వలన మంత్రి పర్యటన రద్దు కావడంతో భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వచ్చే సమాచారం తనకి తెలియదని, గతంలో కూడా తాను లేకుండానే పలు ప్రారంభోత్సవాలు నిర్వహించారని, రాజ్యాంగబద్ధంగా తాను ఎన్నికైనట్లుగానే నన్ను కూడా ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. గ్రామ ప్రథమ పౌరుడిగా ప్రారంభించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌బాబు, ఎంపీపీ రాణిశ్రీకాంత్, జెడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణరావు, ఎంపీడీవో బాబు, ఎంపీఓవిమల, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందుండాలి



నవతెలంగాణ-హనుమకొండ

ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందుండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్ అన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి రెండురోజుల జాతా హైదరాబాద్ లో ప్రారంభం కాగా ఆదివారం హనుమకొండలో ముగిసింది. తొలుత కాళోజీ విగ్రహానికి సిపిఐ, ప్రజానాట్యమండలి నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి కాళోజీ కళాక్షేత్రం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం వద్ద జరిగిన సభలో కలవేణ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సమాజ మార్పు కోసం ప్రజా నాట్యమండలి జాతా చేపట్టడం జరిగిందని, తెలంగాణలో కవుల, కళాకారుల ప్రాముఖ్యతను, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో సుద్దాల హన్మంతు లాంటి కవుల ప్రాధాన్యతను చాటి చెప్పడమే జాత లక్ష్యమన్నారు. కాళోజీ నారాయణ రావు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను, రాజ్యహింసకు పాల్పడితే ప్రశ్నించేతత్వాన్ని నేర్పారని, కాళోజీ ఆశయాలను కళాకారులు భుజాలపై వేసుకుని ముందుకు సాగాలన్నారు. సుద్దాల హన్మంతు, కాళోజీ లాంటి మహనీయుల బాటలో సాగుతూ ప్రజలను చైతన్యం చేసే మార్పులో కళాకారులు భాగస్వామ్యం కావాలన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని వెంటనే పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలునెరవేర్చి కవులు, కళాకారులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్,పల్లె నర్సింహ, జాతా దళ సభ్యులు లక్ష్మి నారాయణ, కే.ఉప్పలయ్య, గన్నారపు రమేష్, ఆరెల్లి రవి, దామెర క్రిష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఎస్‌కే. బాషుమియా, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, సాంబయ్య కవిత, ప్రమీల, స్వప్న, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే ఫలితం సాధించవచ్చు

- అదనపు జిల్లా కలెక్టర్ రాధికగుప్తా



నవతెలంగాణ-సుబేదారి

కష్టపడితే ఫలితం సాధించవచ్చని హనుమ కొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. బుధవారం హనుమ కొండలోని బిసి స్టడీ సర్కిల్‌లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన10వతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ శిక్షణా తరగతులు నిర్వహించారు. బి.సి.సంక్షేమ శాఖా డిప్యుటీ డైరెక్టర్ జి. రాం రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారా వందశాతం ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. వందశాతం ఫలితాలు సాధించాలంటే ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని అన్నారు. తద్వారా జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష మెటీరియల్ దాతల ద్వారా సేకరించి అదనపు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా అధికారిణి పుష్పలత, హనుమకొండ జిల్లా సహాయ సంక్షేమ శాఖాధికారులు సి. హెచ్. రవీందర్‌రెడ్డి, కె.శంకరయ్య, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపివి ప్రసాద్, విషయ నిపుణులు అశోక్, రాజు, సిహెచ్.రాజేందర్, సిహెచ్.సతీష్, వసతి గృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు ఐదేళ్ల కాలంలో గ్రామంలో ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను విజయవంతం అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీలో పాలకవర్గ పదవి పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే పాలకవర్గ సభ్యులను సన్మానించారు. మహిళా సర్పంచ్ గా అనేక సమస్యలు ఎదురైనప్పటికీ నిలదొక్కుకొని పనులు పూర్తి చేశారని, గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, పాతబావులను పూడ్చివేయడం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతోపాటు కరోనా సమయంలో కరోనా కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ సహకారంతో కూరగాయల పంపిణీ చేయడం, గ్రామంలో మరణించిన పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి స్వయంగా బహుమతులు పంపిణీ చేసి ఉత్సాహాన్ని నింపింది అసలు సర్పంచ్ పదవి ముళ్ళ కిరీటం లాగా ఉన్నప్పటికీ ప్రతిఒక్కరి తోటి ఆప్యాయంగా పలకరించి ఎటువంటి భిన్నభిప్రాయాలు లేకుండా పరిపాలన సాగించిన మహిళ సర్పంచుకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం యుగంధర్ ఎవరికైనా ఆపద వచ్చినా ఆర్థికంగా ఆదుకుంటూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. యుగందర్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాలకవర్గ సభ్యులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత తిరుమల్, ఉప సర్పంచ్ బోడ సురేష్, ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యులు బానోతు అనూష మోహన్, లావణ్య, సావిత్రిరమేష్, వనిత వాచ్య, బొల్లె బోయిన రమా సురేష్, ఈదునూరి రజిత రాము, కోఆప్షన్ సభ్యులు బానోతు గోపి, లావుడియా సామ్య, ఈదునూరి రమ, పంచాయతీ కార్యదర్శి ఒంటేరు రాకేష్, దేవాలయ కమిటీ చైర్మన్ గంద్రకోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేయూ నూతన రిజిస్ట్రార్ నియామకం



నవతెలంగాణ-నయీంనగర్

కేయూ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య పి.మల్లారెడ్డి నియమితులయ్యారు. కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు ఉత్తర్వులు జారీచేశారు. దూరవిద్య కేంద్ర సంచాలకులుగా ఆచార్య వి.రామచంద్రం, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఆచార్య ఎం. సదానందం, పరీక్షల నియంత్రణ అధికారిగా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యులు ఆచార్య ఎస్.నరసింహ చారి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య పి.అమరవేణి, యూనివర్సిటీ పిజి కళాశాల, సుబేదారి, హనుమకొండ ప్రిన్సిపాల్ గా ఆచార్య పి.వరలక్ష్మి, విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఎటిబిటి ప్రసాద్ ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

నేటితో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

నవతెలంగాణ-దుగ్గొండి



గ్రామపంచాయతీ పాలక వర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగి యనుంది. ఆ మరుసటి రోజు నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అవుతుంది. ఇప్పటికే గ్రామాల్లో ఆయా శాఖ అధికారులను నియమించారు. ఈ మేరకు జాబితాలను కూడా సిద్ధం చేశారు. మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటికి 2018 డిసెం బర్ నుంచి మూడువిడతల్లో ఎన్నికలు జరిగాయి అయితే మండలంలోని లక్ష్మం పురం గ్రామపంచాయతీ సర్పంచ్ మరణించగా ఉప సర్పంచ్ ఇన్చార్జిగా కొనసాగారు. ప్రత్యేక అధికారులుగా జూనియర్ అసిస్టెంట్‌పై స్థాయి అధికారులను నియమించారు. రెవెన్యూ పంచాయ తీరాజ్ ఆర్‌అండ్‌బి, అగ్రికల్చర్, ఇరిగేషన్, అంగన్వాడి శాఖలో పనిచేస్తున్న వారిని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

ప్రత్యేక అకారులు వీరే...

అడవి రంగాపురం బి. మమత సీనియర్ అసిస్టెంట్, బంధంపల్లి ఎస్.రామమూర్తి ఏఈ ఎలక్ట్రికల్, బిక్కాజీపల్లి చిన్న మల్లయ్య గిర్దావర్, బొబ్బరోనిపల్లి సంపత్ సీనియర్ అసిస్టెంట్, చలపతి సురేష్ ఏఈ ఎలక్ట్రికల్, చంద్రయ్యపల్లి రాజేష్ ఏఈవో, చాపలబండ రామకృష్ణ డిఈ ఎస్ఆర్ఎస్పి, దేశాయిపల్లి భాస్కర్ జూనియర్ అసిస్టెంట్, దుగ్గొండి రవిచంద్రారెడ్డి తహసిల్దార్, గిర్నిబావి శరత్ కుమార్, గొల్లపల్లి డాక్టర్ రామ్మోహన్ వెటర్నరీ, గుండెలపల్లి హనుమంతు ఏఈవో, గుడిమహేశ్వరం జి.గఫర్ జూనియర్ వెటర్నరీ, కేశవాపురం విశ్వశాంతి ఏఈవో, లక్ష్మీపురం సిహెచ్.రవికుమార్ సూపరింటెండెంట్, మధిర మందపల్లి రాజేందర్ జూనియర్ అసిస్టెంట్, మహ్మదాపురం కె పవన్‌కుమార్ ఏఎస్ఓ, మల్లంపల్లి రాజ్‌కుమార్ జూనియర్ అసిస్టెంట్, మందపల్లి వెంకటేశ్వర్లు ఏఈ పిఆర్, మద్రిపల్లె జి రాంబాబు గిర్దావర్, ముదునూరు డాక్టర్ బాలాజీ వెటర్నరీ, మైసంపల్లి వీరన్న సీని యర్ అసిస్టెంట్, నాచినపల్లి శ్రీధర్ గౌడ్ ఎంపీఓ, నారాయణ తండా మధు ఏఈవో, పీజీ తండా రవి ఏఈ ఎస్సారెస్పీ, పొనకల్ జి.స్వాతి సర్వేయర్, రాజ్యతండా ఎస్.నవ్య జూనియర్ అసిస్టెంట్, రేపల్లె ఏ,సతీష్ ఏఈ ఎస్ఆర్ఎస్పి, రేకంప ల్లి కారుణ్యశ్రీ ట్రైపిస్ట్, శివాజీ నగర్ శ్రీదేవి సూపర్ వైజర్ ఐసిడిఎస్, స్వామిరావు పల్లె జయవాణి సూపర్వైజర్ ఐసిడిఎస్, తిమ్మంపేట సిహెచ్. దయాకర్ ఏఓ, తొగర్రాయి సురేష్ ఏఈ ఎలక్ట్రికల్, వెంకటాపురం జి.కృష్ణప్రసాద్ ఎంపీడీవో గ్రామపంచాయతీలో ప్రత్యేక పాలనాధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన

పెండింగ్ బిల్లులు ...

గత ప్రభుత్వంలో చాలా మంది సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి పనులు చేశారు. వీరులో చాలామందికి బిల్లు రాలేదు. ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకం వైపు మొగ్గుచూపింది. అయితే వీరిని నియమిస్తే బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. నిధులు లేకున్నా అప్పులు చేసి పనులు చేయడంతో ఇప్పుడు వారు తల పట్టుకుంటున్నారు.

ఎంబీ రికార్డులు తీర్మానాలు ఉంటేనే : ఎంపీడీవో కృష్ణ ప్రసాద్

మండలంలోని గ్రామపంచాయతీలో సర్పంచులు తమ పదవీకాలంలో చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులు కచ్చితంగా ఎంబీ రికార్డులు తీర్మానాలు ఉండాల్సిందేనని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ఎఫ్ సి, జనరల్ ఫండ్ ద్వారా పనులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామపంచాయతీలో వివిధ రకాల పనులు చేపట్టారు. ఆయా పనులకు చాలా వాటికి బిల్లులు చెల్లించలేదు. పదవీకాలం ముగుస్తున్నా చేసిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయంపై ఎంపీడీవో కష్ట ప్రసాద్ ను అడుగగా పంచాయతీల్లో పూర్తి చేసిన పనులకు ఎంబీ రికార్డులు, గ్రామపంచాయతీల తీర్మానాలు, స్టాక్ రిజిస్టర్ ఉంటే బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఉండవన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండలం మల్కాపూర్ ఉన్నత పాఠశాలలో 1985-86లో పదో తరగతి చదివిన విద్యార్థులు 38 ఏళ్ల తరువాత బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరి నొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లపల్లి లక్ష్మీ నారాయణ గౌడ్, తోకల లక్ష్మారెడ్డి, గాండ్ల వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, పుల్యాల రమ, సుజాత, పద్మ, శోభ, వనజ, సునీత, వరాలు, శ్రీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రవి, కిషన్ రావు, జానీ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి 25వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని ఎనబావి గ్రామానికి సంబంధించిన ముదిరాజ్ కులస్థులు వారి కుల దైవం అయిన పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి విరాళం కోరగా 25వేల రూపాయల విరాళం కులస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట సిద్దులు, ఇట్టబోయిన మహేందర్, పొన్నం పరమేష్, ఇట్టబోయిన కనకయ్య, పొన్నం రమేష్, ఇట్టబోయిన కమలాకర్, పొన్నం శేకర్, ఇట్టబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులతో కూలీలకు తోడ్పాటు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పనుల్లేని కూలీలకు ఉపాధిహామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ అమీనాను అడిగి తెలుసుకున్నారు. కూలీ డబ్బులు సరిగ్గా అందుతున్నాయా.. పని ప్రదేశాల్లో వసతుల తీరుపై కూలీలతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుల స్వామి, ఎంపిటిసి రజాక్, నాయకులు మోటం ప్రభాకర్, కోల హరిక్రిష్ణ, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో తిమ్మాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి నిధులు,సిడిఎఫ్ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను సర్పంచ్ తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

- జీఎంపీఎస్ మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



లోపాలను సరిదిద్దుకొని పార్లమెంటు ఎన్నికల్లో మా సత్తా చూపిస్తామని గొర్రెల మేకల పెంపకం దారుల మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 56 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన పార్టీ అధికారంలోకి రాగానే ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు భార్యాభర్తలకు గొడవ పెట్టిన్రని ఎలక్షన్ల ముందు మొత్తుకొని అడ్డదారిలో అధికారంలోకి వచ్చి కెసిఆర్ అమలు చేసిన రెండు వేల పింఛన్‌ని ఇప్పటికి అమలు చేసే పరిస్థితి నెలకొందన్నారు. అటు రైతులను మోసం చేసి ఇటు ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు గడపదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి వెంట పడమట కేశవపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ఆదేశించారు. బుధవారం పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావుతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రతతో పాటు మంచు ఎక్కువగా కురుస్తుండడంవల్ల ప్రజలు అనారోగ్యాల బారిన ఎదుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ-కొడకండ్ల



ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల ఓటింగ్ కోసం పట్టభద్రులు ఈ నెల ఆరవ తేదీ వరకు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ఓటర్లను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మూల వెంకటేశ్వర్లు గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మూల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ఇటీవలే హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇవ్వడం పట్ల ఆయన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు. గీతకార్మికుల సమస్యల పరిష్కారం కోసం గీతాకార్మికులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని తెలిపారు.వెంకటేశ్వర్లు గౌడ్ నియామకం పట్ల సోమ నారాయణ గౌడ్, సమ్మె గౌడ్, పరమేశ్వర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కడియం పరామర్శ

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండలంలోని ఖిలాషపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లిబెల్లి నర్సయ్య తండ్రి అల్లిబెల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరామర్శించారు.

ఐదేళ్ల సర్పంచ్‌ల పాలనలో అప్పులే..!?

- ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన 2018 పంచాయతీ రాజ్ చట్టం
- 20 నెలలుగా పంచాయతీలకు నిధులు కరువు
- పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-పాలకుర్తి

2019 ఫిబ్రవరిలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచుల పాలనకు నేటితో గడువు ముగియనుంది. ఎన్నో ఆశలతో, గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్నికైన సర్పంచులకు నిరాశలే మిగిలింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులు, పథకాలతో సర్పంచులకు ఇబ్బందులు తప్పలేదు. గత ప్రభుత్వం చేపట్టిన విధానాలతో ఐదేళ్ల సర్పంచుల పాలనలో అప్పులే తప్ప, సర్పంచులుగా తృప్తి నివ్వలేదు. సర్పంచుల వ్యవస్థలోనే ఐదేళ్ల సర్పంచుల వ్యవస్థ నిర్వీర్యానికి గురైంది. 2018 పంచాయతీ రాజ్ చట్టం సర్పంచులకు గుదిబండలా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 20 నెలలుగా గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి మరింత కుంటుపడింది. ప్రజలు నమ్మకంతో సర్పంచులుగా ఎన్నుకున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా గ్రామాలను అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో అప్పులు చేసి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేశామని పలువురు సర్పంచులు తెలిపారు. సర్పంచులుగా ఎన్నికవ్వడం ప్రజలకు సేవ చేయడమేనని, ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కట్టబెట్టిన పనులతో అప్పులే మిగిలాయని వాపోయారు. పల్లె ప్రకృతి పనులు సర్పంచులకు ఆర్థిక భారాన్ని మోపాయని తెలిపారు. నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, తడి చెత్త పొడి చెత్త సేకరణ కేంద్రాలు, రైతు వేదికల నిర్మాణాలు, డంపింగ్ యార్డులు, చెట్ల పెంపకాలు, స్మశాన వాటికలు సర్పంచుల పదవీ కాలానికి సరిపోయాయని తెలిపారు. ఐదేళ్లుగా సర్పంచ్ పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాల్లో సర్పంచులకు ప్రాధాన్యత లేదని, ఐదేళ్లుగా ఒక్క పెన్షన్ ఇప్పించలేకపోయామని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేసినప్పటికీ రికార్డులు కాలేదని, దీంతో పెండింగ్ బిల్లులు సర్పంచులకు భారంగా మారాయని వాపోవుచున్నారు.



పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూపు...

సర్పంచుల చరిత్రలో ఉప సర్పంచ్‌లకు చెక్‌పవర్ లేదని, 2018 పంచాయతీ రాజ్ చట్టం సర్పంచుల వ్యవస్థనే నిర్వీర్యం చేసిందని అభిప్రాయపడ్డారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించినప్పటికీ బిల్లులు అందలేదని, చేయని పనులకు పలుకుబడితో కొంతమంది కిందిస్థాయి నాయకులు సర్పంచుల ప్రమేయం లేకుండానే రికార్డులు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకుర్తి మండలంలో 36 గ్రామపంచాయతీలకుగాను 16 గ్రామపంచాయతీలకు మాత్రమేసొంత భవనాలు ఉన్నాయని, మిగతా 20 గ్రామపంచాయతీలు శిథిలావస్థలో ఉండగా మరికొన్ని గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. తండాలలో పాలన అందుబాటులో ఉండాలని లక్ష్యంతో గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినప్పటికీ సొంతభవనాలు నిర్మించకుండానే విస్మరించిందని తెలిపారు. ఈ ప్రాంతం నుండి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పటికీ పంచాయతీలను పట్టించుకోకపోవడం విడ్డూరమని పలువురు సర్పంచులు తెలిపారు. ప్రమాదాలు, అనారోగ్యాలతో సర్పంచులు, వార్డు సభ్యులు మృతి చెందినప్పటికీ మూడు,నాలుగు సంవత్సరాలుగా ఉపసర్పంచులతోటే ఇన్చార్జి సర్పంచులుగా బాధ్యతలు నిర్వహించారుతప్ప సర్పంచులకు ఎన్నికలు నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యేల ఎన్నికలపై ఉన్న శ్రద్ధ గత పాలకులకు సర్పంచులపై లేదని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలు సర్పంచులను ఎన్నుకుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్‌గా ముద్ర వేసి కాంగ్రెస్ సర్పంచులను అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. సర్పంచ్ వ్యవస్థకు ప్రభుత్వం పొంతనలేని చట్టాలు ఇబ్బందులకు గురిచేసింది. సర్పంచుల గౌరవంతోపాటు ఆత్మాభిమానాలను కాపాడేందుకు ప్రభుత్వాలు రాజకీయాలకతీతంగా గ్రామపంచాయతీల అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రోత్సహించాలని సర్పంచులు కోరుతున్నారు.

ఐదేళ్లుగా అవమానాలే : గిరగాని హేమలత, సర్పంచు, మల్లంపల్లి



ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు ఐదేళ్లపాటు గ్రామపంచాయతీని అభివృద్ధి చేయాలని ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ప్రజల ఆశీర్వాదాన్ని తూచా తప్పకుండా పాటించి అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేసినప్పటికీ గత బీఆర్ఎస్ పాలనలో ఐదేళ్లుగా అవమానాలు ఎదుర్కొన్నాను. గ్రామ అభివృద్ధిలో సర్పంచుకు ఏలాంటి సంబంధం లేకుండా గత పాలకులు ప్రవర్తించారు. సీసీ రోడ్ల నిర్మాణాలకు సైతం సర్పంచులకు సమాచారం ఇవ్వకపోవడం అవమానాన్ని నింపింది. ఐదేళ్ల సర్పంచు పాలన అవమానాలతో అస్తవ్యస్తంగా ముగిసింది.

2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాలి :
ముస్కు నిర్మల, సర్పంచ్, ఈరవెన్ను



సర్పంచుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాలి. పంచాయతీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా చేసిన పనులకు అప్పులే మిగిలాయి. సర్పంచుల వ్యవస్థకు ప్రాధా న్యత తీసుకువచ్చే విధంగా పాలకులు వ్యవహరించాలి.

ప్రజలకు చేరువలో పంచాయతీ పాలన

- ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామ పంచాయతీల పాలన ప్రజలకు చేరువలో ఉండే విధంగా ప్రభుత్వాలు కృషి చేశాయని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మండలంలోని గుడికుంట తండాలో 22 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం సర్పంచ్ బానోతు క్రాంతి యాకూబ్ నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా తండాలు ఆవాస ప్రాంతాలు గ్రామపంచాయతీలకు దూరంగా ఉండటంతో పాలన సౌలభ్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు. చట్టసభల్లో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించి గ్రామపంచాయతీ పాలనను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో, దృఢ సంకల్పంతో సుపరిపాలన కోసం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్,సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మాటూరి యాకయ్య, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుకుల బాలు నాయక్, ఉప సర్పంచ్ బానోతు మూర్తి, మంచుప్పుల సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాస్, నాయకులు బానోతు బొజ్జ నాయక్, బానోతు మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కిస్తీలు కట్టక అవస్థలు పడుతున్న పాడి రైతులు

- సొసైటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కత్తుల రాజు

నవతెలంగాణ-బచ్చన్నపేట

నెలనెలా కిస్తీలుకట్టక పాడి రైతులు అవస్థలు పడుతున్నారని సొసైటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో పాడిరైతులు విజయ డైరీ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విజయడైరికి పాలు పోసే పాడిరైతులకు గత రెండు నెలల నుండి పాల బిల్లులు చెల్లించడంలేదని, దీనివల్ల పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతీ పదిహేను రోజులకోసారి చెల్లించాల్సిన పాల బిల్లులు 45 రోజుల నుండి చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామంలోని పాడిరైతులు ప్రైవేట్ డైరీలను ఆశ్రయించడం వలన విజయడైరీకి పాలు తగ్గడం జరుగుతుందన్నారు. ఈ విషయాలపై అధికారులకు విన్నవం చేసినప్పటికి రేపు మాపు అంటు దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారు తప్ప పాల బిల్లులు ఎప్పుడు ఇస్తారో..? స్పష్టంగా చెప్పకపోవడం వలన పాడి పశువులకు దాణా, మహిళా సంఘాలలో నెల నెల కిస్తీలు చెల్లించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

జఫర్‌గడ్ : విజయడైరీకి పాలు పోసే పాడిరైతులకు గత రెండు నెలల నుండి పాల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రామ సొసైటీ అధ్యక్షులు కత్తుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తిడుగు గ్రామంలో పాడి రైతులు పాల కేంద్రం ఎదుట నిరసన చేపట్టారు. గ్రామ సొసైటీ అధ్యక్షులు కత్తుల రాజు మాట్లాడుతూ విజయడైరీకి పాలు పోసే పాడిరైతులకు గత రెండు నెలల నుండి పాల బిల్లులు చెల్లించకుండ పాడిరైతులను ఇబ్బంది పెడుతున్నారని, తెలంగాణ విజయ పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ లాలపేట డైరీ యాజమాన్యం ప్రతి పదిహేను రోజులకోసారి చెల్లించాల్సి ఉండగా 45 రోజులనుండి చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని పాడిరైతులు ప్రైవేట్ డైరీలను ఆశ్రయించడం వలన విజయడైరీకి పాలు తగ్గడం జరిగిందని, ఈ విషయం పై అధికారులకు విన్నపం చేసినప్పటికి రేపు మాపు అంటు థాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారని, పాడి పశువులకు దాణా, మహిళా సంఘాలలో నెల నెల కిస్తీలు చెల్లించలేక పోతున్నా మని పాడి రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కత్తుల రాజు, చందా భాస్కర్, బొబ్బలి సుధాకర్, వాసం సుధాకర్, బొబ్బలి రవీందర్, కొప్పుల రాజయ్య, గడిపెల్లి రాజు, చందా సమ్మమ్మ, చెన్నూరి రాజు, తీగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తా

పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గత ప్రభుత్వం చేయని పనులన్నింటిని పూర్తి చేసి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ భూములను ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఎలాంటి అనుమతులు లేకుండా డబల్ బెడ్ రూములను పంపిణీ చేయడం జరిగిందని, అందులో అవకతవకలు జరిగాయని, ఉద్యోగాలున్న వారికి భూములు ఉన్నవారికి ఇల్లు ఉన్నవారికి డబల్ బెడ్ రూములు పంపిణీ చేయడం జరిగిందని, అర్హులైన నిరుపేదలకే డబల్ బెడ్ రూములు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్లో ఉన్న పనులను తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా నాయకులు సోమ నరసయ్య, మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, పట్టణాధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్లలో...

కాపర్ చోరీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ చోరీచేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. రైతులు గంగుల గోపాల్ రెడ్డి, సలుగుల యాదగిరి, పవన్, రావుల వెంకటేష్‌లకు చెందిన వ్యవసాయ క్షేత్రాల్లోని రెండు ట్రాన్స్ ఫార్మర్లను గుర్తుతెలియని వ్యక్తులు కింద పడేసి అందులోని కాపర్ వైర్‌ను చోరీ చేశారు. చోరీ జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.





సర్పంచ్‌లకు పదవీ విరమణ వీడ్కోలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధం విజయమనోహర్ పాలకవర్గం పదవి విరమణ వీడ్కోలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయమనోహర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి కోసం కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత వెంకటేష్, ఎంపిటిసి కేమిడి భిక్షపతి, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కారొబార్ సురేష్, సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



జఫర్‌గడ్ : మండలంలోని తమ్మడపల్లి ఐ, ఉప్పుగల్లు గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 1న పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్, గాదె పాక సువర్ణ అయోధ్యతో పాటు పాలకవర్గానికి ఘనంగా శాలువాలతో పూలమాలతో మెమొంటోలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీఓ సుమన్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గాదేపాక అయోధ్య, ఉప సర్పంచ్ నాయిని నరేష్ గౌడ్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బచ్చన్నపేట : మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డినగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్, లైన్మెన్ ఆశ వర్కర్, సిఎలను గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో ఒకటి జిల్లా స్థాయిలో ఒకటి మండల స్థాయిలో మూడు అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు.పల్లె ప్రగతిలో జిల్లాలో ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఏలాంటి కార్యక్రమం పిలుపు నిచ్చినా వెన్నంటి ఉండి ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాలకవర్గానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చవాన్ నరేష్, వార్డు సభ్యులు కృష్ణవేణి, అనసూయ, రాజు, రజిత, ఏఎన్ఎం ప్రణీత, అంగన్వాడి టీచర్ హాజీర, సిఏలు సిద్దేశ్వరి గోవిందా, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ కళ్యాణం, ధనంజయ్ కుమార్, జిట్ట శ్రీకాంత్, భాను కుమార్, రాములు, రామచంద్రం, అన్వర్ పాల్గొన్నారు.

కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్...



మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ పదవీ కాలం బుధవారంతో ముగిసిపోవడంతో గ్రామానికి చెందిన జనగామ నియోజక వర్గ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ గ్రామ సర్పంచ్ మసపేట రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ కంద్రాజు మల్లేశ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి దేవీప్రసాద్‌లను శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి : సర్పంచ్ శాంతమ్మ

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని పెద్దతండా (కె) సర్పంచ్ లావుడియా శాంతమ్మ సూచించారు. నేటితో సర్పంచుగా పదవీకాలం ముగియడంతో బుధవారం ఎంపీపీ ఎస్ పెద్దతండాకెలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవానాయక్‌తో కలిసి సర్పంచు శాంతమ్మ మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ప్రజలు కల్పించారని తెలిపారు. ఐదేళ్ల పదవీకాలంలో అభివృద్ధి చేశామని, ప్రజల సహకారంతో ముందుకు వెళతామని తెలిపారు. సమాజం పై అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లావుడియా శ్రీను నాయక్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి

- చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



నవతెలంగాణ-మహబూబాబాద్

నులి పురుగుల నివారణ దినోత్సవం జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. బుధవారం మున్సిపాలిటీలో నిర్వహించిన సమీక్షలో రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈ నెల12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎం ఆశా అంగన్వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి పురుగుల నివారణ మందులు పంపిణీ చేయాలని కోరారు. 19న మాప్-అప్-డే నిర్వహించి మందులను పొందని పిల్లలకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, మార్నేని శ్రీదేవి, కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, మెప్మా విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటు టికెట్ కోసం దరఖాస్తు

- ఢిల్లీలో సోనియాను కలిసిన హరికోట్ల రవి



నవతెలంగాణ-మహబూబాబాద్

వరంగల్ ఉమ్మడి జిల్లా రిజిస్టర్ మహబూబాబాద్ పూర్వ సబ్ రిజిస్టర్ హరికోట్ల రవి వరంగల్ పార్లమెంటు స్థానం కోసం కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కలిసి టికెట్ కోసం అభ్యర్థించారు. బుధవారం ఢిల్లీలో సోనియాగాంధీని కలిసి సన్మానించి తన బయోడేటా పత్రాలను అందజేశారు. ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన హరి కోట్ల రవి మహబూబాబాద్‌లో సుమారు 15 సంవత్సరాలు సబ్‌రిజిస్టర్‌గా పని చేశారు.ఐదు సంవత్సరాలుగా వరంగల్ ఉమ్మడి జిల్లా రిజిస్టర్‌గా, గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశారు. తనకు టికెట్ ఇస్తే గెలిచి వస్తానని పార్టీకి అండదండగా ఉంటానని రవి హామీ ఇచ్చారు. హరికోట్ల రవి సోనియాగాంధీని కలవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చినీయాంశమైంది.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయం, విద్యుత్, అటవీ శాఖ, పోడు భూముల పట్టాల సమస్యలు, త్రాగు నీరు, గ్రామ పంచాయితీ పరిపాలన, ఆరోగ్యం, సాగు నీరు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మొదలగుఅంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మండలంలో సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున 29 గ్రామ పంచాయితీల సర్పంచుల సేవలను స్మరిస్తూ వారిని శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేష్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజాయుద్ధనౌక అయిన గద్దర్ అన్న 75వ జయంతి వేడుకలను జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్ తెలిపారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాధవి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి ఎంపీటీసీ ఆదూరి సుభాషిని, కలదర్ రాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్, గడ్డి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్, అద్దంకి యువసేన మండలాధ్యక్షులు బాణాల సంజీవ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మండలి శ్రీకాంత్, గార అనిల్, మయ్య వీరన్న, బొడ్డు రవి, నాయకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి లాగా 20సంవత్సరాల పాటు పోరాడిన ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవీ రాకుండా అడ్డుకున్న కేసీఆర్, కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు డోలీసత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను స్థానిక వివేకనంద సెంటర్‌లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జనసేనాని, తెలంగాణ దిక్సూచి ప్రొఫెసర్ కోదండరాం ప్రమాణ స్వీకారం జరగకుండా కోర్టుకు వెళ్ళి తాత్కాలిక నియంత ఆనందం పొందుతున్న కేసిఆర్ నియంతృత్వ వైఖరిని తెలంగాణ ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. కేటీఆర్ కూడా కోదండరాం గురించి మాట్లాడుతుంటే ఇంతకన్న దౌర్భాగ్యం ఇంకేముందన్నారు. గత పదేళ్ళలో కెసిఆర్ ప్రభుత్వ అవినీతిని ఎక్కడ భయటపెడతాడో అనే భయంతో కేసిఆర్ కోదండరాం ప్రమాణస్వీకారాన్ని అడతడుకుంటున్నారన్నారు. కోదండరాం ఉద్యమ నేపధ్యం,సామాజిక ఉద్యమ చరిత్ర గురించి మాట్లాడే నైతికహక్కు కేసిఆర్,కేటిఆర్‌లకు లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్‌తో కలిసి తెలంగాణ జనసమితి తెరాసకు గుణపాఠం చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్, ఆరుద్ర పరమాత్మ చారి, ఇరుగు మనోజ్, ఖాజాపాషా, గణేష్, శంకర్, ప్రసాద్, దేశభోయిన రవి, చుక్కల నాగయ్య, అనిల్ పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. బుధవారం వైస్ చైర్మన్ జినగా సురేందర్ రెడ్డి, కమిషనర్ సరస్వతితో కలిసి 1, 2,3,4వార్డులలో కౌన్సిలర్లతో పారిశుధ్యపనుల నిర్వహణ,మంచినీటి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనులపై జవాన్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎండాకాలంని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తా మన్నారు. ఒకటో వార్డ్‌లో సీసీ రోడ్స్ వేయాల్సిన రోడ్లను, రెండోవార్డ్ అరుణోదయ కాలనీలో పైప్లైన్ డ్యామేజ్ పనులను, మూడు, నాలుగు వార్డ్‌ల్లో శానిటేషన్ పనులను పరివేక్షించారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు ప్రతీ వార్డ్ యందు ఫాగింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీత రవి, పేర్ల యమునా జంపా, సునీత జై సింగ్, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు కిరణ్, కనకరాజు, జవాన్లు వెంకన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు మరిపెడకు మంత్రి పొంగులేటి రాక

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్‌పిఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరిపెడ వస్తున్నారని పెండ్లి రఘువీరారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎన్నికల సన్నాహక సమావేశం వంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హల్ జరగనుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు, డోర్నకల్ నియోజక వర్గంలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఫిబ్రవరి 12న మండల నూతన ఎంపీపీ ఎన్నిక



నవతెలంగాణ-గార్ల

ఈ నెల 12న మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపిపి ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎలక్షన్ అధికారిణి ఎల్.ఆలివేలు వెల్లడించారు.స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎలక్షన్ అధికారిణి అలివేలు మాట్లాడుతూ ఇటీవల ఎంపిపి శివాజీ రాజీనామా చేయడంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం ఈ 12న నూతన ఎంపిపి ఎన్నిక ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిపి ఎన్నికకు ముందు ఎంపిటీసి సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఎన్నికకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దారు స్వాతి బిందు పాల్గొన్నారు.

మా భూమి మాకు చెందేలా న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల

ఆటవీ హక్కుల చట్టం క్రింద ప్రభుత్వం ఇచ్చిన భూములను మాకు చెందేలా ఉన్నతాధికారులు కృషి చేయాలని కోరుతూ భాధిత రైతు తేజావత్ బాబురావు జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్‌కు వినతి పత్రం ఇచ్చిన పత్రాలను బుధవారం విలేకరులకుఅందజేశారు. మండలంలోని బాలాజీ తండా పంచాయతీ పరిధిలోని బయ్యారం-కొత్తపేట-నగరం అటవీ శాఖ బిట్ పరిధిలో ఉన్న 46/2 కంపార్టుమెంటు పరిధిలో మా పేరుతో పట్టా ఉన్న భూమిని నగరం గ్రామానికి చెందిన సిద్ద బోయిన సమ్మయ్య ఆక్రమించుకునేందుకు దౌర్జన్యం చేస్తున్నాడని పోలీసు స్టేషనులో పిర్యాదు చేయడంతో పాటు కోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు. మా పేరుతో పట్టా ఉన్న భూమిని ప్రస్తుత తహశీల్దారు స్వాతి బిందు పూర్తి విచారణ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం వలన మా భూమి పై సదరు భూ ఆక్రమణ దారులు మరల వచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు మా పేరుతో ఇచ్చిన పట్టా భూములను మాకు చెందేలా న్యాయం చేయాలని కోరారు. తహశీల్దారు స్వాతి బిందును వివరణ కోరగా సర్వేయర్ అధికారులతో సమగ్ర విచారణ చేసాక నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఉపేక్షించం

- ప్రజల సంక్షేమమే కొరకే ప్రజా పాలన
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్



నవతెలంగాణ-గూడూరు

ప్రజా సంక్షేమానికి వ్యతిరేక విధానాలను ఉపేక్షించమని ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన నిర్వహిస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మురళీ నాయక్‌ను ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తదుపరి వివిధ శాఖల సమీక్ష జరిగిం. వైద్య ఆరోగ్యశాఖ తీగలవేణి వైద్యాధికారిపై ఎంపీపీ బానోత్ సుజాత వైద్య శాఖలో సబ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎందుకు సమాచారం అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్‌శాఖపై జరుగుతున్న సమీక్షల గుండెంగా గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న విద్యుత్తు లైనుల ఏర్పాటు జాప్యంపై గుండెనగా ఎంపిటిసి బోడ కిషన్ ఏఈలను నిలదీశారు. అటవీ శాఖ సమీక్షలో గూడూర్ ఎంపీటీసీ కత్తి స్వామి అడవి శాఖ సిబ్బంది గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రెవెన్యూ సమీక్షలో గూడూరు మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాల భూములలో గిరిజన రైతుల నుండి గుంజుకున్నారని ఏకలవ్య పాఠశాల నిర్మిస్తున్న స్థలం అట్టిపేట గిరిజనులకు ఇప్పించాలని మరోచోట పాఠశాల నిర్మించాలని ఎంపీటీసీ కత్తి స్వామి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు అధికారులు గిరిజనులను ఇబ్బందుల గురి చేయవద్దని, గబ్బిలాల మడుగువద్ద జరుగుతున్న జాతరలో ఆదివాసి సాంప్రదాయాల మధ్య జరుగుతున్న జాతర కనుక అక్కడ ఎలాంటి గిరిజనులను ఇబ్బందుల గురి చేసే విధంగా ఉండవద్దని అటవీశాఖ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అవగాహన కలిగి ఉండాలని, మండల సర్వసభ్య సమావేశంలో ఒక్కరి ఇద్దరు మినహా ఎవరు కూడా సమస్యలపై మాట్లాడటం లేదని వచ్చే సర్వసభ్య సమావేశంలో తప్పనిసరిగా అందరూ తమ తమ గ్రామాలలో ఉన్న సమస్యలను సమావేశంలో మాట్లాడాలని అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని సర్పంచి పదవుల నుండి వెళుతున్న సర్పంచ్ల అందరిని ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, తాసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, సూపరింటెండెంట్ కరణ్ సింగ్, ఎంపీటీసీలు, సర్పంచులు, డిఈ, ఏఈలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న కార్మికుల దేశవ్యాప్త సమ్మె

- భారత కార్మిక సంఘాల సమాఖ్య

జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, మతత్వం విధానాలను ప్రతిఘటిద్దాం, మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీటు ప్రకటిద్దాం అంటూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తొర్రూరులోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతికి ఫిబ్రవరి 16సమ్మె నోటీసులు అందజేశారు.అనంతరం మాట్లాడుతూమోడీసర్కార్ గత పది సంవత్సరాలలో కార్మికులకు రక్షణ కల్పించలేదని, ఉద్యోగ, ఉపాధి భద్రత గాలిలో దీపంలా మారిందని ఆరోపించారు. పెరిగిన ధరలను అనుసరించి కనీస వేతనం 26,000 ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోవటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బుట్ట దాఖలు చేసిన మోడీ నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల అన్ని హక్కులు రద్దయిపోతున్నాయని తెలిపారు. యూనియన్ పెట్టుకునే హక్కు, వేతనాలు పెంచమనే హక్కు,నిరసన సమ్మె చేసే హక్కులు కాలరాసిన మోడీ సర్కార్ కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు లాభాల వరద పారిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం అదాని, అంబానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతుందని ఆరోపించారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేని కోట్లాదిమంది కార్మికులను గాలికి వదిలేసి వారి ఉపాధి, భద్రతను పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లపై ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో దేవేందర్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాడియ బీకు, యూనియన్ అధ్యక్షుడు ఎం.ప్రసాద్, మాజీ అధ్యక్షుడు వెంకట రామ నరసయ్య, జిల్లా అధ్యక్షుడు మహేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి రాజశేఖర్, మహేష్, శేఖర్, వెంకన్న, రామ్మూర్తి, శ్రీకాంత్, నరసమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ వారి ఆదేశానుసారం స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపుల ద్వారా నిర్వహించడం జరుగుతుందని, అర్హులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకుగాను మీసేవ కేంద్రాల్లో ఫిబ్రవరి 7, 28 తేదీలలో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. కొత్తగా సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేవారు 7న 150 మంది, 28న మరో 150 మంది స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. సదరం సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు 150 మంది ఫిబ్రవరి 14న తిరిగి రెన్యువల్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ సెంటర్లో చార్జి క్రింద 35 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. 300 కొత్తవి 150 రెన్యువల్‌తో కలిపి మొత్తంగా 450 స్లాట్లు అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు.

దాడి చేసి గాయపర్చిన కేసులో...
ఏడాది జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని తానంచర్ల రెవెన్యూ శివారు అందాలగడ్డ తండలో దాడి చేసి గాయపరచిన కేసులో అదే తండ చెందిన 4 గురుకి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది జైలుశిక్షతో పాటు జరిమానా విధించారు. బుధవారం మరిపెడ ఎస్సై ఎస్.కె తహెర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం 2016లో ఆముదాలగడ్డ తండాలో చేనులో ఉన్న వేపచెట్టు నరికిన విషయంలో ఆముదాలగడ్డ తండాకు చెందిన మాలోత్ తుల్స్య, మాలోత్ జగన్, మాలోత్ కస్య, మాలోత్ సింగన్న, మాలోత్ శంకర్‌లకు గొడవ జరుగగా ఆముదాలగడ్డ గ్రామానికి చెందిన మాలోత్ తూల్స్య 2016లో మరిపెడ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై జి.బాబులాల్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత, ఏ-1మాలోత్ జగన్, ఎ-2 మాలోత్ కస్య, ఎ-3 మాలోత్ సింగన్న, ఎ-4 మాలోత్ శంకర్లకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీఐ రాజు, ఎస్ఐ తహేర్ బాబా అభినందించారు.

రేషన్ కార్డు ఈ కేవైసీ పొడిగింపు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని ఆహార భద్రత కార్డుదారులు ఫిబ్రవరి 29 లోపు సంబంధిత చౌక ధరల దుకాణాల్లో ఈ కెవైసీ పూర్తి చేసుకోవాలని, ప్రతీ రేషన్ షాప్ నందు అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో గూడూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగా రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చల్ల సురేష్ రెడ్డి, గూడూరు మాజీ ప్రముఖ వైద్యులు, నాయకులు ఏపూరి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

- జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా కేసులుతగ్గించుకోవాలని,నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చిన్నయ్య, డీఎస్పీలు తిరదలా సత్యనారాయణ, వెంకటేశ్వరా బాబు, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలాజీ వరప్రసాద్, సీఐ శ్రీనివాస్, ఐటీ సెల్ సీఐ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-నెల్లికుదురు

వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించి సహకరించాలని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి తన బయోడేటాను అందించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు కోరినట్లు తెలిపారు. బుధవారం హైదరాబాదులోని సచివాలయంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ నుండి పార్టీ పిలుపు నిచ్చిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేశానని, ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. వారితోపాటు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రత్నపురం యాకయ్య మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల మౌనేందర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్, కిసాన్ మండలాధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఆకుల కొరయ్య, సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలో నెలరోజుల పాటు అన్నార్థుల ఆకలిని లయన్స్ క్లబ్ తీర్చిందని కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి కోలా అమరలింగేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి హంగర్ రిలీఫ్ 31వ రోజు క్లబ్ పాస్ట్ సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ, వినోద దంపతుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ మిర్చియార్డులో రైతులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు నెల రోజులు చేయడం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు రూ. 1,20,000 ఖర్చుతో ఆరువేల మందికి పైగా అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్‌కుమార్‌తో పాటు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, క్లబ్ కోశాధికారి శామకూరి నర్సయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్‌సి యర్రం శ్రీరాములు, ఫాస్ట్ ప్రెసిడెంట్ నాగేశ్వరాచారి, ఫాస్ట్ సెక్రటరీ మారం సమ్మిరెడ్డి, పాస్ట్ ట్రెజరర్ చింతా కరుణాకర్, గార్లపాటి ప్రమోద్ కుమార్, కట్కూరి శ్రీనివాస్, కొడకండ్ల ప్రభాకర్,మడిపెద్ది వెంకటేష్, సట్ల గోపి పాల్గొన్నారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గంగారం

యాదవ సంఘం క్యాలెండర్‌ను గంగారంపోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్సై దిలీప్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు, మండలాధ్యక్షులు జున్ను అశోక్, కొత్తగూడ మండలాధ్యక్షుడు గద్ద అశోక్, ననుబోతుల లింగన్న, తోటకూర మధు, బండి గణేష్, చెవ్వ కొమురయ్య, బొల్లు రవి, బొల్లం రవికుమార్, లెక్కపల్లి శ్రీను, ఎడమ కుమారస్వామి, వడకల అనిల్, చెవ్వఅనిల్, జున్నురవితేజ, బొల్లం ప్రదీప్, సిరాబోయిన శ్రీను, బొల్లుశ్రీను పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ చేశారు. బుధవారం గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది సర్పంచ్ శిరీష మంగీలాల్, ఉపసర్పంచ్ దాసరి వీరయ్య, వార్డు సభ్యులు గంధసిరి సింధుజ శ్రీపాల్, రమేష్, బుజ్జి వీరన్న, సుగుణమ్మ నంద్యా శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మంగీలాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామస్తులందరూ కూడా భాగస్వామిలవడంతోనే గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. అందరి సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలమల్లు, వెంకన్న, రమేష్, వెంకటయ్య, రవి, వెంకన్న, వెంకన్న, ఉపేందర్, వీరయ్య, అంగన్వాడి టీచర్స్ శ్రీమతి, కవిత, ఆయా మౌనిక, శ్రీను, వెంకన్న, మమత పాల్గొన్నారు.



గిరిపురం సర్పంచ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్ సర్పంచిగా చేసిన సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బుధవారం సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అన్ని పార్టీలకు స్నేహభావంతో ఉంటూ అందరికీ అందుబాటులో ఉండి సేవలందించినట్లు అని తెలిపారు. రేపు రానున్న సర్పంచ్ ఎన్నికల్లో గెలిచేవారు కూడా అలాంటి సేవలు అందించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. అంతేగాక గిరిపురం శివారులో ఉన్న ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు. సర్పంచ్ జనార్ధన్ మాట్లాడుతూ పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉంటా ప్రజల కోసం పనిచేస్తానన్నరు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్ష బోయిన వెంకన్న, సత్యం, లాల్య నాయక్, గ్రామ ఉపసర్పంచ్ బాష్పంగు సుమలత సురేష్, వార్డ్ సభ్యులు బి.బాలు, బి.కృష్ణ, బి.జ్యోతి, వి.అంజయ్య, షేక్ సోందు, గ్రామ పెద్దలు పెద్ద బోయిన రంగయ్య, యాకూబ్ పాషా, పటాన్ పాషా, పంచాయతీ కార్యదర్శి పి.లావణ్య, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



సర్పంచులకు ఆత్మీయ వేడుకలు

నవతెలంగాణ-గంగారం

మండల ప్రజాపరిషత్‌లో గంగారం మండల రైతు వేదికలో బుధవారం ఎంపీపీ సువర్ణపాక సరోజన అధ్యక్షతన సర్పంచులకు ఆత్మీయ వేడుకలు సన్మానం నిర్వహించారు. సర్పంచులు ఐదు సంవత్సరాలు పడిన కష్టాలు వారు వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసిన తీరును వివరించారు. ప్రభుత్వం తరపున ఏ పథకం వచ్చినా అమలు చేసేది గ్రామస్థాయిలో మొదటిగా సర్పంచ్ అని, ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అవసరమగు మౌలిక వసతులను గ్రామస్థాయిలో కల్పించామని తెలిపారు. మౌలిక వసతుల సదుపాయాల కొరకు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకొచ్చి ఎన్నో రకాలుగా గ్రామాభివృద్ధికి కృషి చేశామని సర్పంచులు భావోద్వేగంతో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రమా సురేష్, ఎంపీడీవో అపర్ణ, ఎమ్మార్వో రామ్, ఎంపీఓ సత్యనారాయణ, 12 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల పదవీకాలం తృప్తినిచ్చింది

- హరిపిరాల సర్పంచ్ రావుల మమతారెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పనిచేశానని, ఐదేళ్ల పదవీకాలం తనకు తృప్తినిచ్చిందని హరిపిరాల సర్పంచ్ రావుల మమతారెడ్డి తెలిపారు. ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ రావుల మమతారెడ్డిని బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సత్కరించారు. వారితోపాటు ఇతర పాలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో రూ. కోట్ల నిధులు తెప్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అందించిన నిధులతో పాటు సొంతంగా గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షలు మేర వెచ్చించానని తెలిపారు. ప్రజలు, పాలకవర్గం సమిష్టి కృషి, అధికారుల సహకారం మూలంగానే పంచాయతీ అభివృద్ధి సాధించిందన్నారు. భయంకరమైన కరోనా కాలంలో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అందించినట్లు గుర్తు చేశారు. ప్రజల ఆశీస్సులు ఆదరాభిమానాలు తనకు మెండుగా ఉన్నాయని, వచ్చేపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సహకరిస్తే బరిలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, పంచాయతీ కార్యదర్శి దేవయ్య, ఉప సర్పంచ్ చెంచర్ల రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండ వెంకన్న, వార్డు సభ్యులు ముత్తయ్య, తోట మురళి, ఐలోను, ఉప్పమ్మ, మౌనిక, జయమ్మ, స్థానికులు బిక్షపతి, బుర్రి మురళి, వీర సోములు, రాములు, ఎస్కే పాషా, రేష్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

యాదవ హడక్ కమిటీ ఆధ్వర్యంలో....

- కొయ్యూర్, కొందంపేట సర్పంచ్‌లకు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల యాదవ హడక్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొందంపేట సర్పంచ్ అడ్డూరి కుమార స్వామి, కొయ్యూర్ గ్రామ సర్పంచ్ సిద్ది లింగమూర్తి, ఉప సర్పంచ్ కొండూరి మమతలను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొయ్యూర్ గ్రామపంచాయతీ నూతనంగా జీపీగా ఏర్పడిన నేపథ్యంలో మొదటి సర్పంచ్,ఉప సర్పంచ్ లుగా ఎన్నికై గ్రామాభివృద్ధికి పాలకవర్గంతో కలిసి కృషి చేసినందుకు అభినందించి సన్మానం చేయడం జరిగిందని హడక్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి మహోన్నస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం హడక్ కమిటీ నాయకులు.యాదండ్ల రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన్న మల్లయ్య యాదవ్, యాదండ్ల గట్టయ్య, రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.



మేడారంలో శాశ్వత నిర్మాణాలతో సౌకర్యాలు కల్పించాలి

- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి

రెండేళ్లకోసారి జరుగు మేడారం మహా జాత రకు తాత్కాలిక నిర్మాణాలతో ప్రజాధనం వృథా అవు తుందని, శాశ్వత నిర్మాణాలతో సందర్శకులకు సౌక ర్యాలు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దిగ్గి చిరంజీవి అన్నారు. బుధవారం మండలంలోని మేడారం జం పన్న వాగు పరిసర ప్రాంతాలను, జంపన్న వాగు లోని ఇసుక లేవలింగ పనులు, ఇసుక బస్తాలతో వేస్తున్న అడ్డుకట్ట పనులను పరిశీలించారు. ఈ సం దర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రతి రెండేండ్లకు ఒకసారి మేడారం జాతరలో ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న తాత్కాలిక నిర్మాణాల వల్ల కోట్ల రూపా యల ప్రజాధనం వృథా అవుతోందని అన్నారు. అలా కాకుండా జాతరలో శాశ్వతమైన నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. స్నానాల కోసం చిన్న చిన్న ఆనకట్టలు ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో అవి కొట్టుకుపోతున్నాయని, మళ్లీ వచ్చే జాతరకు ఇదే పని పునరావృతం అవుతుందని, గతంలో వెచ్చించిన ఖర్చు విలువ లేకుండా పోయిందని, అనాలోచిత నిర్ణయాల వల్ల కోట్లాది రూపాయలు గంగ పాలవుతున్నాయని మండిపడ్డారు. జంపన్న వాగులో రూ.5కోట్లతో ఐబీ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న పనులు కూడా వృథానే అని ఎద్దేవ చేశా రు. కాంట్రాక్టర్, అధికారులు రాజకీయ నాయకులు కమిషన్ల కోసమే పనులు నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా శాశ్వత నిర్మాణాల వైపు ఆలోచన చేయాలని తెలియజేశారు. స్నానఘట్టాల వద్ద మహిళలు దుస్తులు మార్చుకోవడానికి రేకుల నిర్మాణాలు కాకుండా ఇటుకలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని కోరారు. జాతరకు నెలరోజుల ముందు నుండే సందర్శకులు తండోపతండాలుగా వస్తున్నా రని, ఇంకా పనులు పూర్తి కాలేదని, సందర్శకులకు ఇప్పటికీ సరైన సదుపాయాలు కల్పించడం లేదని మండిపడ్డారు. వారం రోజుల్లోగా అన్ని పనులు పూర్తి చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించి అధికా రులు పని నిబద్ధతను చాటుకోవాలన్నారు.





వలస కూలీల ట్రాక్టర్ బోల్తా...

- 6గురికి గాయాలు, మెరుగైన వైద్యం కోసం ముగ్గురి తరలింపు

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని పాత్రపురం పంచాయితీ పల్లె ప్రకతి వనం సమీపంలోబుధవారంట్రాక్టర్ బోల్తాపడి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన 6 గురు వలస కూలీలు గాయపడ్డారు. అందులో ముగ్గురికి తీవ్రమైన గాయాల య్యా యి. వారిని మెరుగైన వైద్యం కోసం తరలించారు. తోటి కూలీలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా వోర్ధ గ్రామనిగి చెందిన కూలీలు చొక్కాల సమీపంలోని ఓ రైతుకు చెందిన మిరప చేనులో కూలి పనులకు వచ్చారు. వారు పాత్రపురం సుమీపంలో ని అటవీ ప్రాంతంలో వంట చెరుకు కోసం వెళ్లినట్లు సమాచారం. ట్రాక్టర్లో కట్టెలను తరలిస్తున్న సమ యంలో పాత్రపురం సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఆసమయంలో ట్రాక్టర్‌లో సుమారు 15 మంది వలస కూలీలు ఉన్నట్లు తెలుస్తోంది. 6గురు కూలీలకు గాయాలు కావడం తో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తీవ్ర గాయాలైన రత్న, నీల, సాకితను మెరుగైన వైద్యం కోసం మరో ఆస్పత్రికి తరలించారు. రిన,మాచి, మీనా లకు స్వల్పంగా గాయలవడంతో వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

సహకార బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

- డీసీసీ బ్యాంక్ ఏటూర్‌నాగారం మేనేజర్ సంపత్‌కుమార్

నవతెలంగాణ -తాడ్వాయి

సహకార బ్యాంకు(డీసీసీ బ్యాంక్) సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ బ్యాంక్ ఏటూర్‌నాగారం మేనేజర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో రైతులతో స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారంపై రుణాలను తక్కువ సమయంలో ఇచ్చే సదుపాయం ఉందన్నారు. సొసైటీ బ్యాంకులో లాకర్ ఏర్పాటు కలదని, ఈ అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ బ్యాంకులోనైనా రుణా లకు ఒక రోజంతా వేచి ఉండాలని, కానీ ఈ సొసైటీలో 20 నిమిషాల్లో ఒక గ్రాముకు రూ.4100 చొప్పున పొందవచ్చునని తెలిపారు. సొసైటీ లాభాల బాటలో ఉండడానికి సిబ్బందే కారణమన్నారు. రైతులకు గోదాములు కూడా నిర్మించారని తెలిపారు. ఫిక్స్ డిపాజిట్లు, సేఫ్ డిపాజిట్ లాకర్, తదితర సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. పీఎంఎస్బీఐ, పీఎంజేజేబీవై ఇన్సూరెన్స్ సౌక ర్యం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లాలయ్య, డైరెక్టర్ పాలకుర్తి రజిత రవీందర్, మాజీ డైరెక్టర్ లు గడ్డం సత్యం, ఖాజా హుస్సేన్ రైతులు ముత్తినేని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పదో తరగతి విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పర్యటించారు. అంకుశాపూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ వాటిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌లో భాగంగా పండిస్తున్న కూరగాయ చెట్లను పరిశీలించి చిన్న పిల్లలకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలు సుకున్నారు. అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాటశాల ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ పాడై దుర్వాసన వస్తుందని, వాటి మరమ్మతులకు కావాలసిన అంచనాలను తయారు చేసి ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఖాళీ స్థలంలో మొలిచిన గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, బౌతిక శాస్త్రాన్ని బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటినుండి ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. 9వ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సెలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి సమ్మయ్య, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, తాసిల్దార్ నాగరాజు, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, ఉపాధ్యాయులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలం లోని ముల్కలపల్లి, మొగుళ్ళ పల్లి రెండు గ్రామాల మధ్య జరిగే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఏర్పాట్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలా వసతులు కల్పిం చాలని అధికారులను ఆదేశించారు.చుట్టుపక్కల జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు మొక్కులు తీర్చుకోనేందుకు తరలి వస్తారని గడువు లోగా పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సునీత, ఎస్సై మాధవ్ గౌడ్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు నరేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



'ఉపాధి హామీ పనులకు రావాలి'

నవతెలంగాణ-రేగొండ

ఉపాధి హామీ పనులకు రావాలని బుధవారం రేగొండ మండల కేంద్రంలోని ఉపాధి హామీ సిబ్బంది అన్ని గ్రామ పంచాయతీల ఉపాధి హామీ కూలీలను విస్తృతంగా కోరుతున్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీలు పనులు ప్రారంభమయ్యాయాని, పనులకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో జమీర్ పాష కోరారు. ప్రభుత్వ ప్రజాపాలనలో ఒక గ్యారెంటీ అయిన ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపా యలు ప్రభుత్వం ప్రకటించినందున ఉపాధి హామీని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలలో అభివృద్ధి పనులు అన్నీ కూడా ఎక్కువ శాతం ఉపాధి హామీ నిధులతోనే చేస్తున్నామని, ఉపాధి హామీ పనులు కు ఉపాధి హామీ కూలీలు ఎక్కువ సంఖ్యలో వస్తే అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, స్కూల్ టాయిలెట్లు అన్నీ కూడా గ్రామ ఉపాధి హామీ నిధులతోనే చేస్తున్నామని అన్నారు. కూలీలు ఎక్కువ సంఖ్యలో రావాలని కోరారు. రేగొండ మండల కేంద్రంలో విస్తృతంగా ఇంటికి ఇంటి కి వెళ్లి ఉపాధి హామీ పనులకు రావాలని బొట్టు పెట్టి మరి ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ డి.రాజు, యస్.రాజు, ప్రకాష్, రమేష్, రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ లు సుజాత, చిరంజీవి, శ్యామ్ , రమేష్, మెట్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందే...

- ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజయ్య, బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



మతతత్వ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలం భిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిం దేనని, దీనికి నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కంపేట రాజయ్య బందు సాయిలు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిస్ బ్యాంకు నుండి నల్ల డబ్బులు తెచ్చి ప్రతి జీరో అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని మాట తప్పారని గుర్తు చేశారు. వ్యవసాయ రంగా నికి ఎంఎస్పీ రేటు కల్పించి, బీమా సౌకర్యం ఇస్తామని మాటిచ్చి తప్పడమే కాకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి 200 పని రోజు కూలి రూ.600 ఇస్తామని చెప్పిన మోడీ నేడు మాట మార్చారని ఆరోపించారు. సంవత్సరా నికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసగించారని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల ను సవరించారని ఆరోపించారు. కొత్త పరిశ్రమలు , కొత్త ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, రైలు, విమాన యానం, ప్రభుత్వ రంగ పరిశ్రమ లన్నీ ప్రైవేటు వారికి ధారాదత్తం చేశారని ఆరో పించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వంలో విద్యా వైద్యా న్ని గాలికొదిలేశారని, దళితుల గిరిజనుల, ఆది వాసీల మహిళల, మైనార్టీలపై రోజు రోజుకు దాడు లు, హత్యలు హత్యాచారాలు పెరుగుతున్నాయన్నా రు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేసి దాని స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే ఆలోచన మోడీ సర్కారు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ, బీఎంఎస్ తప్ప దేశంలో ఉండే కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతోపాటు అందరూ ఫిబ్రవరి 16 న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెలిశెట్టి రాజయ్య,వంగాల లక్ష్మి, కొండపాక రజిని, ఏం రాజేందర్,ఏ స్వాతి, శేఖర్, సిహెచ్ రవికుమార్, రోజా, శారద పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

- అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి నియోజకవర్గం అభివద్ధి తన ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు బుధవారం మండలంలోని పరుశురాం పల్లి గ్రామంలో అంగన్వాడి భవనం, రూ.10 లక్షల తో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు గ్రామంలోని వీధి వీధికి సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు

పరుశురాంపల్లి సర్పంచ్‌కు సన్మానం

పరశురాంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావును బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు సన్మానించాడు సర్పంచుల పదవీ కాలం నేటితో ముగియడంతో పాలకవర్గం సన్మాన సభకు ఎమ్మెల్యే హాజరై పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించారు. ఐదు సంవత్సరాలు గ్రామాన్ని అభివద్ధి పరిచిన సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావును అభినందించారు. ఎంపీపీ రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీడీవో అరుం ధతి, అగన్‌వాడీ సూపర్వైజర్ లక్ష్మి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కుందయ్యపల్లి గ్రామస్తుల వినతి

తమ నివాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన 11కేవీ లైన్‌ను వేసే ప్రయత్నాలను నిలిపివే యాలని కోరుతూ చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లి గ్రామస్తులు కోరారు. మంగళవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును క్యాంపు ఆఫీస్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ సమీపంలో వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఉన్న 11కేవీ లైన్‌ను తొలగించి తమ నివాసాల మధ్య నుంచి వేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం స్తంభాలను నిలిపేం దుకు కాలనీలోని రోడ్డుపై కింద వేశారని తెలియ జేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ శాఖ డీఈకి ఫోన్ చేసి ప్రజలు ఇబ్బందులకు గురయ్యేలా ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ లైన్ వేయొద్దని, వెంటనే ఆ ప్రయత్నాలను ఆపేయాలని ఆదేశించగా గ్రామ స్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.





గ్రామపంచాయతీ పాలన ప్రశంసనీయం

- యువ చైతన్య నవ యూత్ అసోసియేషన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

చల్వాయి గ్రామపంచాయతీ పాలన ప్రశంసనీయమని యువ చైతన్య నవయూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రాజకుమార్ అన్నారు. బుధ వారం మండలంలోని చల్వాయి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సర్పం చుల పదవీకాలం ముగింపు సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వీసం సమ్మయ్య ఉపసర్పంచ్ తేల హరి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ చల్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ సమ్మయ్య ఆధ్వర్యంలో పాలకవర్గం ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలని అన్నారు. వారు చేసిన గ్రామంలో మంచి పనులను ఒక్కొక్కటిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో వైజ్ఞానిక చైతన్య యాత్ర

- విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్

నవతెలంగాణ - ములుగు



29వరకు సైన్స్ మాహోత్సవం నిర్వహణలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 20 జిల్లాల్లో వైజ్ఞానిక కార్యాచరణ యాత్రలో భాగంగా సెమినార్లు, ఎగ్జిబిషన్లు, సైన్స్‌ఫేర్, మిరాకిల్ ఎక్స్‌పోజర్ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్ తెలిపారు. బుధవారం ములుగు జిల్లాలో తెలం గాణ సోషల్ వెల్ఫేర్ జాకారం, మహర్షి విద్యా సంస్థలలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో సైన్స్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు ప్రపంచ వ్యాప్తంగా సైన్స్‌పై పరిశోధనలు చేస్తూ నిరంతరం అభివృ ద్ధి చెందుతుంటే దేశంలో మతాలు, గుళ్ళు, గోపురాలు అంటూ విద్యార్థులు, యువకులను అజ్ఞానం వైపు నడిపిస్తు న్నారని అన్నారు. ఈ విషయాలను విద్యార్థులు యువకులు గుర్తించి సైన్స్ పై అవగాహన పెంచుకొని ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను పారదోలాలని అన్నారు. అందరూ సైన్స్ పైన అవగాహన పెంచుకోవాలని అన్నారు విజ్ఞాని దర్శిని సభలు, సమావేశాలు, ప్రదర్శనలతో దొంగబాబాల గుట్టు రట్టు చేస్తూ.. మూఢనమ్మకాల ముసుగులో ప్రజల ను దోచుకుంటున్న వారి బాగోతాన్ని బట్టబయలు చేస్తూ.. జనంలో, విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందిస్తూ ముందుకుసాగుతున్నామని అన్నారు. ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 29వ తేదీ వరకు వైజ్ఞానికయానం పేరుతో సైన్స్ మాసోత్సవం నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యకమాల్లో హైదరాబాద్ చాప్టర్ సభ్యురాలు శోభ సభ్యులు మహ్మద్ అలీ, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల, ఇతర ప్రగతిశీల సంఘాల ప్రతినిధులు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయకులు తోకల రవి, జాగటి రవితేజ, బాలేశ్వర్, బైరస్, జేవీవీ జిల్లా ఇన్చార్జి బోడ నరసింగం తదితరులు పాల్గొన్నారు.



విద్యా కుసుమాలు వికసించాలి : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మంగపేట

జాతికి సేవలు అందించే జ్ఞాన వంతమైన విద్యా కుసుమాలు విద్యాలయాలలో విసించాలని ఏఎస్ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంపాక అవిలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని ఎక్కటి సరోజని శేశారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రధానాచార్యులు గూళ్ళ వెంకటయ్య అధ్యక్షతన కళా శాల క్రీడా దినోత్సవం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అధ్యాపకులు బహుమతులను అందజేశారు. అనంతరం ప్రధానాచార్యులు వెంకటయ్య, ముఖ్య అతిథి అవిలయ్య మాట్లాడుతూ అసలైన దేశ సంపద తరగతి గదుల్లోనే తయారు చేయ బడుతుం ద న్నారు. ప్రతి విద్యార్థి దేశ సేవలో భాగస్వామి కావాలని అ న్నారు. ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.రేణుకాదేవి, జన్నపురెడ్డి జ్యోతి ర్మయి, మండల సంతోష్ కుమార్,పాగి అనిల్ కుమార్, మాలోత్ లక్ష్మణ, జె.రవీంద్ర నాయక్, బండారి శ్రీనివాస్, మంతెన చిరంజీవి, ఎన్.వైష్ణవి, ఎస్.వందన, నాగరాజు, బోధనేతర సిబ్బంది లక్ష్మి, దేవదాసు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న రామాలయం

నవతెలంగాణ-గణపురం


మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేస్తూ ముస్తాబు చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి : ఇన్‌చార్జి ఎంపీడీఓ

నవతెలంగాణ-మంగపేట




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు అందిపుచ్చుకుని సద్విని యోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి సుదర్శన్ అన్నారు. మండ లంలోని తిమ్మంపేట పంచాయతీ పరిధిలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన దుర్గం సమ్మక్కకు పిఎం అజయ్ స్కీమ్ పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ బోర్ వెల్ మంజూరు అయ్యింది. కాగా బుధవారం ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తుల రవి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి సుదర్శన్ అబ్బయిగూడెం చేరుకుని సమ్మక్క వ్యవసాయ భూమిలో బోర్ డ్రిల్ ప్రారం భించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలన్నారు.











ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకునేందుకు బుధవారం బారీగా సందర్శకులు తరలి వచ్చారు. దీంతో క్యూలైన్ల ద్వారా ఆలయ సిబ్బంది దర్శనాలు చేయించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టారు.
నవతెలంగాణ-తాడ్వాయి



ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ ఏర్పాటు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో కంపెనీ ఉత్పత్తి వ్యయం, మిషనరీల పనితీరు, కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, సంక్షేమం, ఉత్పత్తి లక్ష్యాలు సాధించే కార్యాచరణ తదితర అంశాలను తెలియజేసేందుకు యాజమాన్యం మల్టీ డిపార్ట్మెంటల్ టీములను ఏర్పాటు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయం కార్యాలయంలో జరిగిన మల్టీ డిపార్ట్మెంటల్ టీముల ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం బళ్లారి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం లాంటి అన్ని విషయాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. వివిధ గనులు, విభాగాల నుండి ఎంపిక కాబడిన వారి వివరాలు అందరికీ తెలియాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం వెంకటయ్య, ఏజీఎం ఎస్ జోతి, డీజీఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ రామకష్ణారెడ్డి, కేటికే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, ఏఎస్ఓ జి ఎల్ ప్రసాద్, కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీకే రావు, డీజీఎం(పర్సనల్) తుకారాం తదితరులు పాల్గొన్నారు.



'పది' విద్యార్థులకు అవగాహన తరగతులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం మెటా మైండ్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొనగా ముఖ్య అతిథులుగా మెటా మైండ్ అకాడమీ చైర్మన్ ఏ. మనోజ్ కుమార్, ప్రముఖ సైకాలజిస్ట్, కౌన్సిలర్ సుధీర్ సంద్ర పాల్గొన్నారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ... ఐఐటి, నీట్ ప్రాధాన్యతను వివరించారు. సామాన్య విద్యార్థులు సైతం ఐఐటి, నీట్ పరీక్షలలో ఎలా రాణించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం సైకాలజిస్ట్ సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు అతి త్వరలో ఎదుర్కోబోతున్న పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్స్, మోటివేషనల్ స్పీకర్స్ సునీల్ కుమార్ గాజుల, గౌరోజు సదానందం, పెద్ది పద్మ, శ్రీనివాస చారి, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త మంతెన సమ్మయ్య, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ రజిత, విద్యార్థులు, టీచర్లు రాజన్న, తిరుపతి, సన్ వాలి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్ట్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన కమలాపురం బిల్ట్ ను బుధవారం ఇలా త్రిపాఠి పరిశీలించారు. ప్రధానంగా బిల్ట్ పరిశ్రమ, కాలనీ, ఇన్టేక్ వెల్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తహశీల్దార్ వీరస్వామి, డిటి మల్లేశ్వర రావు, ఆర్ఐ కుమారస్వామి వున్నారు.

ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

- అఖిలభారత ప్రజాతంత్ర సమైక్య సంఘం నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య అధ్యక్ష ,కార్యదర్శులు వంగాల లక్ష్మి ఎస్ ప్రీతీ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ కార్మికులు వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యల పరిష్కారం తోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు, అధిక ధరలను నియంత్రించాలన్నారు.కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, నాలుగు లేబరు కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతంగా కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించి, నేడు ఉద్యోగ కల్పనా పడిపోయిందన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల వేతనాలు 20శాతం తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానము అమలు కాక ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56శాతం వరకు పెరిగిపోయాయి అన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని తెలిపారు. పీఎఫ్,ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తు పెట్టుబడుదారుల లాభాల కోసం తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టు లేబరు విధానాన్ని అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో దేశంలోని కార్మిక రైతు వ్యవసాయ కూలీలు , సామాన్య ప్రజల కీలకమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొనడానికి కార్మికులు ప్రజలు సంసిద్ధం కావాలని సంతకాలను సేకరించి ప్రధానమంత్రి మోడీ కి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శారద, శ్రీలత, రోజా, స్వాతి, రజిని, భారత అక్క, మణెమ్మ, శాంత, గీత, స్వరూప, శోభ తదితరులు పాల్గొన్నారు.



గెజిటెడ్ లెక్చరర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 భూపాలపల్లి జిల్లా యూనియన్ సభ్యులు తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024వ సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారం దిశగా, కళాశాలల అభ్యున్నతికి తమ సంఘం పనిచేస్తుందని కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుప్పటి ప్రవీణ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా మహిళా కార్యదర్శి స్వరూప రాణి, సభ్యులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రానికి చెందిన బండి మురళి ఇటీవల మరణించాడు. మృతుడి 10వ తరగతి బ్యాచ్ మిత్రులు ఆర్థిక చేయూత అందించి మానవత దక్పథాన్ని చాటుకున్నారు. బుధవారం బండి మురళి దశదినకర్మ రోజు వారి కుటుంబ సభ్యులకు రూ.18500 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిత్రులు గుండా సురేష్ మొలుగూరి రాకేష్ మైదం శ్రీకాంత్, గడ్డం వెంకటేష్, ఇనుగోల సాయికుమార్, తంగళ్ళపల్లి రాజకుమార్, ఆరేపల్లి గణేష్, శ్రీపతి, రమణ, ఎండి నయీమ్ పాషా, ఎండి అక్బర్, మూర్తనపల్లి రాజు, జంగాపల్లి రాకేష్, రాజు చిలుముల కృష్ణ, జన్నె అశోక్, దుగ్యాల సందీప్, సరిగోమ్ముల మహేష్, బుల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి : కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హర్ మండలం లోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ సొసైటీ కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనుకునేవానందరు స్వచ్ఛందగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరికి మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా అంద జేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,కళాశాల ఇంచార్జి ప్రిన్స్ పాల్ దుప్పటి ప్రవీణ్ కుమార్,హైస్కూల్ ప్రాదానోపాధ్యాయుడు మల్కా భాస్కర్ రావు,అధ్యాపకులు రవిందర్, కరుణాకర్, వెంకట్ రెడ్డి,నరేందర్,స్వరూప రాణి,ఉమా మహేశ్వరి,భరత్ రెడ్డి, రవి, జయపాల్, రాములు, ఉపాధ్యాయులు కుమారస్వామి, జగన్,తిరుపతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు : సీఐ రంజిత్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



లారీ డ్రైవర్లు నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కాటారం సీఐ రంజిత్ రావు లారీ డ్రైవర్లను హెచ్చరించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భూపాలపల్లి ఎస్పీ,కాటారం డిఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ హాజరై ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనదారులు లైసెన్సులు, పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం,అతి వేగం ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్



సురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం పిఆర్టియు కాలమానిని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు యస్ ఈశ్వరమ్మ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే ఉపా ధ్యాయులు ఆశించే అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సంఘాలు అన్ని కూడా సమస్యల పరిష్కారం కొరకు పాటు పడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా సహాధ్యక్షులు బి కుమార స్వామి, జిల్లా కార్యదర్శి కె.అశోక్ కుమార్, జిల్లా బాధ్యులు ఈ.శరత్, రవీందర్,గోపీకష్ణ, ఎర్రయ్య,శంకర్, అనిల్ కుమార్, రజిత, సునీత, రమాదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామ సర్పంచ్, నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత శ్రీపతి బాపును మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మున్నూరు కాపు బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయ గిరి సమ్మయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం గ్రామానికి అనేక సేవలందించారని అన్నారు. గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించారన్నారు. వారు మరిన్ని ఉన్నతమైన పదవుల్లో కొలువుదీరాలని ఆకాంక్షించారు. రాష్ట్రప్రభుత్వం సర్పంచ్లను గుర్తించి వెంటనే గ్రామ సర్పంచ్‌కు రూ.10000, ఉప సర్పంచ్‌కు రూ.5000, వార్డ్ మెంబర్స్‌కు రూ.2000 నెలసరి వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బహుజన సాహిత్య అకాడమీ అవార్డు సెలక్షన్ అధ్యక్షుడు తాటికొండ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.8 కోట్ల ధాన్యం పక్కదారి !

- ఐదేండ్లు గడిచినా లెక్కలు చూపని వైనం
- జిల్లా సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ నేత నిర్వాహకం

నవతెలంగాణ-గణపురం



ప్రభుత్వ సొమ్ము అప్పనంగా కాజేస్తూ లక్షల దూసేస్తున్నారు. దొంగలు దొంగలు కూడి జిల్లాలో ధాన్యం డబ్బులు పంచుకున్న సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమాలు జరుగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత సివిల్ సప్లై శాఖలో జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. అందులో భాగంగా 2018 -19 ఏడాదిలో జిల్లా పరిధిలోని గనపురం మండలం చిలుకూరు గ్రామానికి చెందిన రాఘవేంద్ర రైస్ మిల్లుకు సివిల్ సప్లై శాఖ ధాన్యమును అందించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ యజమాని మరో వ్యాపారి తణుకు బుచ్చయ్యకు ఏడాది లీజుకు ఇచ్చారు. ఈ క్రమంలో లీజు వ్యాపారికి ధాన్యమును కేటాయించారు. అతడు బియ్యం కాల్ చేయాలని పక్క ప్రణాళికతో అతనికి అడ్డుతగిలి గ్యారెంటీగా ఇచ్చిన రైస్ మిల్లర్ అసోసియేషన్ నేత, అధికారిలు కలిసి ధాన్యమును తీసుకెళ్లారు. దీంతో ఆ రైస్ మిల్లులోని ధాన్యమును సివిల్ సప్లై శాఖ అధికారి, రైస్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నేత అక్కడికి వచ్చి అట్టి ధాన్యంను ఇతర మిల్లులకి తరలించడం జరిగింది. అనంతరం రాఘవేంద్ర రైస్ ఇండస్ట్రీస్ పైన ఇచ్చిన ధాన్యం కు సంబంధించిన బియ్యం సి ఎం ఆర్ కు ఇవ్వాల్సి ఉంటుంది. ధాన్యం తిరిగి ఇచ్చిన రైస్ మిల్లర్ వద్ద నుండి సీఎంఆర్ బియ్యం పెట్టకుండా అధికారి, రైస్ మిల్ అధినేతలు కలిసి పక్కదారి పట్టించారు. దీంతో అట్టి రాఘవేంద్ర రైస్ ఇండస్ట్రీలో 9 ఏసీకేలు సిఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్టు ఇప్పటికీ ఉంది. ఈ క్రమంలో గత ఐదు సంవత్సరాల నుండి అసలు మిల్లు యజమాని రేణిగుంట్ల ప్రభాకర్ తన మిల్లుకు ధాన్యం కేటాయించాలని సివిల్ సప్లై శాఖ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన గోడును ఎవరు పెద్ద కాక అతడికి జరిగిన అన్యాయం ఉన్నతాధి కారులకు చెప్పిన లాభం లేకుండా పోయింది. అలాగే తాను రైస్ మిల్లును లీజుకు ఇచ్చినందుకు ఐదు సంవత్సరాలుగా తనకు ధాన్యం ఇవ్వకుండా సివిల్ సప్లై శాఖ అధికారి కాలయాపన చేయడం వలన 50 లక్షల బ్యాంకు కిస్తీలు నిలిచిపోయి నష్ట పోయాడు. అంతేకాక తన మిల్లు నుండి షిఫ్టింగ్ చేసిన ధా న్యంకు సంబంధించిన సీఎం ఐదు సంవత్సరాలుగా తన తమ రైస్ మిల్ పేరు మీద పెట్టకుండా ఉండడంతో తొ మ్మిది ఏసీకేలు బియ్యం బకాయిగా ఉండడం విడ్డూరంగా ఉంది. సివిల్ సప్లై అధికారి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ నేత 9ఏసీకేల బియ్యం పక్కదారి పట్టించినట్లు రుజువుగా తెలిసిన వారి పట్ల అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారు. సివిల్ సప్లై శాఖలో ఇంత తతంగాలు జరుగు తున్న జిల్లా కలెక్టర్ నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం ఎందుకని పలువురు చర్చించుకుంటున్నారు.

5 సంవత్సరాలుగా ధాన్యం ఇవ్వడం లేదు



గత ఐదు సంవత్సరాలుగా శాఖ తన మిల్లుకు ధాన్యం కేటాయించడం లేదని మిల్లు ఎజమని ప్రభాకర్ పేర్కొన్నారు. 2018 -19 ఏడాదిలో తాను బుచ్చయ్య అనే వ్యాపారికి లీజుకు ఇవ్వడం వలన అతనికి ఇచ్చిన ధాన్యంను తిరిగి సివిల్ సప్లై శాఖ అధికారి రైస్ మిల్లర్ అసోసియేషన్ నేత ధాన్యంను తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో అట్టి ధాన్యంకు 9ఏసీకేలు బియ్యం ధాన్యం తీసుకెళ్లిన అసోసియేషన్ నేత సీఎంఆర్‌కు ఇవ్వకపోవడంతో ఇప్పటివరకు బకాయిగా ఉందన్నారు. అంతేగాక చెయ్యని తప్పుకు గత ఐదు సంవత్సరాలుగా జిల్లా అధికారులు తనకు తన మిల్లుకు ధాన్యం కేటాయించకపోవడంతో 50 లక్షల వరకు బ్యాంకు ఈఎంఐలు ఆడడంతో నష్టపోయామని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ తన గోడును ఆలకించి నాకు న్యాయం చేయాలని తెలిపారు. అంతేకాక అట్టి 9 ఏసీకేలు పక్కదారి పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈమేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లకు ఫిర్యాదు చేశామన్నారు. అలాగే తన మిల్లుకు ఇప్పటికైనా ధాన్యం కేటాయించి ఆదుకోవాలని వేడుకున్నారు.

-రేణిగుంట్ల ప్రభాకర్, రాఘవేంద్ర ఇండస్ట్రీస్ చెల్పూర్

చర్యలు తీసుకోవాలి



రైస్ మిల్లర్ల ను మోసం చేసిన సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్ల అసోసియేషన్ పై చర్యలు తీసుకోవాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ డిమాండ్ చేశారు రూ.1.8 కోట్ల ధాన్యం ఈ ఇద్దరు కలిసి దోచుకు న్నారన్నారు. ఈ అవినీతి పూర్తిస్థాయిలో బయటపడాలంటే ఒక ఉన్నత స్థాయి అధికారితో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

-సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్



అంకితభావంతో పనిచేసిన సర్పంచ్‌లకు అభినందనలు

నవతెలంగాణ-గార్ల

స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అయిదు సంవత్సరాల పాటు అంకితభావంతో పని చేసిన సర్పంచ్‌లకు అభినందనలు అని జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, జెడ్పీ సీఈవో రమాదేవి అన్నారు. సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచ్‌లకు బుధవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల పాటు పంచాయతీలలో వివిధ అభివృద్ధి పనులు అందించడంలో సర్పంచ్‌ల కృషి ప్రశంసనీయం అని వారి సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ అయిదు సంవత్సరాల పాటు అభివృద్ధికి సహకరించిన అధికారులు,పాలకవర్గం, గ్రామస్థులు,రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులు మొత్తం చెల్లించే విధంగా అధికారులు కృషి చేయాలని సర్పంచ్‌లు అధికారులను కోరారు. అనంతరం శాలువలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, ఎంపివో రజని, సర్పంచ్‌లు ఎ.బన్సీలాల్, ఎన్.జ్యోతి, బి.భారతీ, బి.ప్రవళ్లిక, బి.బుజ్జీ, జి.రుక్మిణి, బి.మోతీలాల్, కె.బాబురావు, బి.శ్రీను, ఆర్.శంకర్, వి.జానకిరాణి, బి.రాంబాయి, బి.ఉషా, యం.జ్యోతి, బి.కమిలి, బి.లావణ్య, ఎఈ కిషోర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధికార ప్రతినిధిగా మధు

నవతెలంగాణ-గంగారం/ కొత్తగూడ



మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో యాదవ సంఘ మండలాధ్యక్షులు గద్ద అశోక్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ సమక్షంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధికార ప్రతినిధిగా తోటకూరి మధు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సూత్రపు రాజు యాదవ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధిపై పలు విషయాలు చర్చించి ఎజెండాను రూపొందించుకొని యాదవులు అన్ని రంగాలలో రాణించాలని, రాజకీయాల్లో ఎదగాలని తెలిపారు. అనంతరం సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన రవి యాదవ్, గౌరవ అధ్యక్షులు దేవర బోయిన రవి, యాదవ సంఘం నాయకులు గండి ఉమాకర్ యాదవ్, యువజన నాయకులు చిత్తారి ప్రవీణ్ యాదవ్, ననుబోతుల లింగన్నయాదవ్, లంకలపల్లి శ్రీనుయాదవ్, బండి గణేష్ యాదవ్, మధు యాదవ్, బొల్లు రవియాదవ్, బొల్లం రవి కుమార్ యాదవ్, సిరాబోయిన శ్రీను యాదవ్, చెవ్వ కొమురయ్య యాదవ్, కుమారస్వామి యాదవ్, ప్రదీప్ యాదవ్, రవి తేజ యాదవ్, చెవ్వ అనిల్ యాదవ్, వడకల అనిల్ యాదవ్, బొల్లు శ్రీను యాదవ్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు జీపీలో ఇంటి పన్ను రూ.27,600 జమ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం వెంకట్యనాయక్ గ్రామపంచాయతీలో ఎట్టకేలకు ఇంటి పన్ను రూ: 27,600లను ప్రభుత్వ ఖజానాలో జమ అయినట్లు తెలిసింది. గ్రామసర్పంచ్ గుగులోత్ సూరనాయక్ గత నాలుగు రోజుల క్రితం స్థానిక కార్యదర్శి పై ఆరోపణలు చేసిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. 2021 నుండి ప్రజల దగ్గర వసూలు పన్నులను జిపి ఖాతాలో జమ చేయలేదని ఆరోపించడంతో మండల అధికార యంత్రాంగం గ్రామంలో విచారించగా వాస్తవాలు వెలుగులోకి రావడంతో అధికారుల ఆదేశాల మేరకు ఎట్టకేలకు ప్రభుత్వ ఖజానాలో జమైనట్లు తెలిపారు. కార్యదర్శి, సర్పంచ్‌ల మధ్య సమన్వయం లేక ఆరోపణలు చేసుకోవడం సరైంది కాదని అధికారులు వారికి సూచించారు.

జీపీ వర్కర్స్ రాష్ట్ర నాయకుడిగా పాడియా బీకు ఎన్నిక

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని కొమ్మనపల్లికి చెందిన పాడియ బీకు ఎన్నికయ్యారు. కొమ్మనపల్లి కారోబార్‌గా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా బీకు మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కావాలని, కనీస వేతనం ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కవి రచయిత పెద్దోజ్ నరేష్ ఘన సన్మానం

నవతెలంగాణ-మరిపెడ



కేయూలో జరిగిన జాతీయ సాహిత్య సదస్సులో మరిపెడ (బంగ్లా)కు చెందిన పెద్దోజు నరేశ్‌ను కవి విమర్శకులు,ప్రజా వాగ్గేయకారులు వల్లంపట్ల నాగేశ్వరరావు,ప్రొఫెసర్ బన్న ఐలయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో అంపశయ్య నవీన్, కాకతీయ యూనివర్సిటి రీజిస్ట్రర్ ఆచార్య టి.శ్రీనివాస రావు, ప్రొఫెసర్ ఆర్.మల్లి ఖార్జునరావు, పోట్లపల్లి శ్రీనివాస్, అనిషెట్టి రజిత, సాహితీవేత్తలు, కవి, రచయితలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని చాగల్ గ్రామంలో స్వాగత్ యూత్ సభ్యులు మహంకాళి హరి ఇటీవల మృతి చెందగా బుధవారం యూత్ అసోసియేషన్ తరపున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం : ఎమ్మెల్యే మురళీ నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్, కల్వల గ్రామల్లో సహకార బ్యాంక్ కార్యాలయం, అంగన్వాడీ భవనం, స్మశాన వాటికలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు కాదని మేమందరం ప్రజా సేవకులమన్నారు. అందరూ సకాలంలో రుణాలు తీసుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిసి బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, కేసముద్రం సహకార బ్యాంకు చైర్మన్ వెంకన్న, మార్క్ ఫైట్ డైరెక్టర్ మర్రి రంగారావు, కేసముద్రం విలేజ్ సహకార సంఘ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం సర్పంచ్ యనమల ప్రభాకర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించండి : బాలరాజు యాదవ్

నవతెలంగాణ-రఘురనాథపల్లి



తెలంగాణ రాష్ట్ర షీప్స్ గోట్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ జనగామ జిల్లా పర్యటనలో భాగంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, రఘునాథ్‌పల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి ఎంపీ సీట్ ఆశిస్తున్నట్లు జనగామ జిల్లా వివిధ నాయకుల మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కానుగంటి ముత్తయ్య యాదవ్, కందుకూరి ప్రభాకర్, కొమ్ము రాజు, కాస భాస్కర్ యాదవ్, సింగరి ప్రశాంత్ యాదవ్, బొల్లా సంపత్ యాదవ్, కొండబోయిన రాజు యాదవ్, ఎల్లబోయిన ప్రసాద్, వెంకటేశ్వర్లు, సింగరి రాములు, జెరిపోతుల పర్శరాములు,మబ్బు కర్ణాకర్, సంజీవ్, కందుకూరి రాజు, అరుణ్, విజయ్, క్రాంతి, వర్ధన్, ఇమ్రాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు .

3న ఎన్ఆర్ఈజీఎస్ 15వ విడత ప్రజా వేదిక

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 3న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎపివో సజన్ స్వరూప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీలలో భాగంగా 1/12/2021 నుండి 31/3/2023 వరకు ఉపాధి హామీ పనుల చెల్లింపులకు సంబంధించిన జనవరి 18 నుండి ఫిబ్రవరి 1 వరకు అయా గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీలో గుర్తించిన అంశాలపై జరగనున్న ప్రజా వేదికలో ప్రజాప్రతినిధులు, ఉపాధి శ్రమ మిత్రులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మట్వాడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు



కొమురం భీమ్ యూత్ ఆధ్వర్యంలో మట్టేవాడ గ్రామ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లింగాల అనిల్‌లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా గ్రామానికి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో నాకు సేవలు చేయటానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ రేగా వెంకటేశ్వరు, మాజీ ఎంపీపీ, గ్రామ దొర బిజ్జ పొట్టయ్య, తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, యూత్ అధ్యక్షులు ఈసం రమేష్, గ్రామ పెద్దలు బిజ్జ నర్సయ్య, రేగ సురేందర్, సోలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాజుల గట్టు గ్రామంలోని దుబ్బగూడంలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని, ప్రజలసంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని అందుకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగాఉండి విధులు నిర్వహించాలని సూచించారు. పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తదుపరి గాజుల గట్టు గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పడిగ వసంత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై సర్పంచ్ వసంతంను ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ మండలాధ్యక్షులు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు మధు, శంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

సీఐటీయూ భారీ ర్యాలీ, ప్రదర్శన, బహిరంగ సభ

దృశ్యమాలిక

సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా బుధవారం హన్మకొండ జిల్లాకేంద్రంలోని పబ్లిక్‌గార్డెన్‌లో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఫాతిమానగర్ బాలవికాసలో సిఐటియు ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా బుధవారం జరిగిన బహిరంగసభలో ముఖ్య అతిథిగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆలిండియా ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి బి.వి. రాఘవులు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు వెయ్యి స్తంభాల గుడి నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు వేలాదిమందితో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.

























నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

సోనియాగాంధీని కలిసిన ఉమ్మడి వరంగల్ రిజిస్ట్రార్ రవి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి ఢిల్లీలో సోనియా గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి తన బయోడేటా బ్రోచర్ అందజేసి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకి ఇవ్వాలని అభ్యర్థించారు. తెలంగాణఉద్యమ నేపథ్యంలో తాను పాల్గొన్న ఉద్యమాలు, సామాజిక సేవాదక్పదంతో నిర్వహించిన కార్యక్రమాలు, ఉద్యోగసంఘ నాయకునిగా ఉద్యోగుల సమస్యలపై జరిపినపోరాటాలు, కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు అంబేద్కర్,పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన విధానాలు, నిరుపేద దళిత కుటుంబం నుండి రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగిన పరిస్థితులను క్లుప్తంగాసోనియా గాంధీ కి వివరించారు. తనకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే అందరి దీవెనెలతో గెలిచి వస్తానని విన్నపించగా సానుకూలంగా స్పందించిన సోనియాగాంధీ, మరింత ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజల కోసం కష్టపడాలని సూచించి వారి ఆశీస్సులు తనకు ఉంటాయని భరోసా కల్పించారన్నారు. ఇదిలా ఉండగా జిల్లారిజిస్ట్రార్ హరికోట్ల రవి ఢిల్లీలో సోనియాగాంధీని కలవడం వరంగల్ ఎంపీ టికెట్ అవకాశం కల్పించాలనడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

సమస్యల పరిష్కారంమే టీఎన్జీఓస్ లక్ష్యం

నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ మెడికల్ కాలేజ్ టీ ఎన్ జీ ఓస్ యూనియన్ యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హాజరైనారు. ఎన్నికల అధికారిగా ఐనవోలు యూనిట్ అధ్యక్షులు నవీన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అనునిత్యం కృషి చేస్తుందన్నారు. కేఎంసీ యూనిట్ అధ్యక్షులుగా పి.సురేందర్, కార్యదర్శిగా అబ్దుల్ వాహబ్, కోశాధికారిగా కె.వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి. రాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా తిరుపతి మనోజ్, సంయుక్త కార్యదర్శులుగా రమాదేవి, పావని,ముజాఫర్ ఎన్నికైనారు. వీరితోపాటు ఎన్నికైన మిగతా నూతన కార్యవర్గాన్ని జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గం అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాం సుందర్ ,రాము నాయక్, లక్ష్మీప్రసాద్ ,జిల్లా నాయకులు రాజేష్ ఖన్నా, మల్లేశం,మెహబూబ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మథర్స్ లాండ్ హైస్కూల్‌లో స్వయం పరిపాలన



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని మథర్స్‌లాండ్ హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. ఆర్‌జేడీగా డీ.సాయి రాజేష్, డీఈవోగా ఎం.విష్ణువర్ధన్, డిప్యూటీ డీఈవోగా పీ.లాస్యప్రియ, ఎంఈవోగా ఎల్.కార్తిక్, కరస్పాండెంట్‌గా ఏ.శ్రీనాథ్, ప్రిన్సిపాల్‌గా సీహెచ్.వైష్ణవి, వైస్ ప్రిన్సిపాల్‌గా బీ.రాజేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభను కనపర్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పీ.రమేష్, నవిత అభినందించి బహుమతులను అందజేశారు.

దీన్ దయాల్ స్పర్ష్ యోజన స్పర్ష్ యోజన స్కాలర్‌షిప్‌కు 'విజ్‌డమ్' విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-నర్సంపేట

తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దీన్ దయాల్ స్పర్ష్ యోజన స్కాలర్‌షిప్‌కు 'విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైయ్యారు. ఇటీవల తపాలశాఖ ప్రాజెక్ట రిపోర్టు తయారీలో పోస్టల్ స్టాంపుల సేకరణ-ఆవశ్యకత, సైన్స్అండ్ టెక్నాలాజీ, స్వచ్ఛ భరత్, స్వాతంత్రోద్యమం వంటి అంశాలపై పోటీలను నిర్వహించారు. విజ్‌డమ్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి గుంటి సుహాస్‌ప్రిన్స్, ముంజుల సాయికిరణ్, 8వ తరగతికి చెందిన బయ్య కారుణ్య, 7వ తరగతికి చెందిన గుగులోతు రామకృష్ణ ఈపోటిల్లో పాల్గొని ప్రతిభను కనపర్చగా దీన్ దయాల్ స్పర్ష్ యోజన స్కాలర్‌షిప్‌కు ఎంపికైయ్యారని పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ తెలిపారు. కిందటేడాది కూడా పాఠశాల విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థులను పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, దార్ల రాజేందర్, అశోక్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డీ. జహంగీర్ పుష్పగుచ్ఛం అందజేసి అభిందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్ ఎల్.రవీందర్, బీ.రవీందర్, వీరభద్రయ్య, రాజేష్, ఇలాయాస్, రాము, శివరాజ్, రఘుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడోత్సవాలు విజయవంతం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురంలో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ క్రీడోత్సవాలు విజవంతంగా ముగిసాయి. ఈ కబడ్డీ టోర్నమెంట్ ను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జున్ను కనకయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారం ఇలాగే కొనసాగాలని గ్రామ అభివద్దిలో రాష్ట్రములోనే ఉత్తమ గ్రామ పంచాయతీ గా నిలిచేందుకు గ్రామ ప్రజలందరూ సహాయ సహకారం అందజేయాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


నవతెలంగాణ-రాయపర్తి



మండలకేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత కొమురమ్మ అనారోగ్యం సమస్యతో మృతి చెందగా బుధవారం వెంకటరమణ సిమెంట్స్ అండ్ ఐరన్, పెయింట్స్ షాప్ నిర్వాకుడు ఉల్లెంగల వెంకన్న మృతురాలి కుమార్తె రేణుక విద్య, ఇతర అవసరాల కోసం రూ.5వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్ర మంలో అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు ఐత సంపత్, పెద్దలు ఐత యాకయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలి

నవతెలంగాణ-దుగ్గొండి



వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలను అమర్చు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష అన్నారు. మండలంలోని తొగర్రాయి, గిర్నిబావి, రేకంపల్లి, శివాజీ నగర్ గ్రామాల్లో పంట క్షేత్రాలను బుధవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధతి నివారణకు ఎకరానికి 8 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలన్నారు. టిబోకో నాజోల్, ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్80 గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కలుపు మొక్కల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో వేపనూనె 5 ఎంఎల్ 1 లీటర్ నీటిలో కలిపి మొగిలోపల సుడిలో పడేవిధంగా పిచికారి చేసి పురుగును అరికట్టవచ్చున్నారు. వేరుశనగ పంటలో ప్రస్తుతం ఎకరాకు 200 కిలోల జిప్సం ను వేసుకుంటే కాయల సైజు బాగా ఉండి, నాణ్యమైన గింజలు వస్తాయని సూచించారు. ఈ సందర్శనలో పి.సారంగం ఎస్ ఎఫ్ ఎస్‌ఎం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్, విశ్వశాంతి వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న దౌలత్‌నగర్‌వాసులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన పేదింటి ముదిరాజ్ కుటుంబానికి చెందిన కొలిపాక రాజాలు బుధవారం మతి చెందగా దహన సంస్కారాల కోసం గ్రామస్తులు ఏకమై ఆర్థిక సహాయాన్ని అందించి దహన సంస్కారాలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ స్థానికులు కత్తుల వెంకన్న, చీమల బిక్షపతి, ధోనికి కొమురయ్య, కత్తుల కొమురయ్య, బందేల యకయ్య, పోలోజు సుదర్శన్ చారి, దోనికే శివ, కత్తుల ఐలేశ్వర్, దద్దు సంతోష్, గడ్డల యాకయ్య, అడేపు గోపాల్, ముక్కల యాకాంబరం, చీమల సంతోష్, కత్తుల శ్రీనివాస్ యాదవ్, దొనికే అశోక్, బార్ల స్వామి,మరియు డప్పు కళాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గొల్ల కురుమలు సామాజిక ఆర్థికంగా అభివద్ధి చెంది. మంచి మార్గంలో పయనిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈస్ట్ డిసిపి రవీందర్ అన్నారు. బుధవారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జీఎంపీఎస్ డైరీ ఆవిష్కరణ డిసిపి కార్యాలయంలో ఆవిష్కరణ చేసిన అనంతరం డీసీపీ రవీందర్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెంది చెడుమార్గంలో పయనించకుండా మంచి మార్గంలో ప్రయాణించి సమాజ అభివృద్ధితోపాటు కుటుంబ అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం డైరీలో ప్రభుత్వం సంక్షేమ పథకాల తో పాటు గొర్ల కాపరులకు ఉపయోగపడే జీవోలు ముద్రించడం వల్ల గొర్రెలు మేకల పెంపకం దారులకు అవగాహనకు ఉపయోగపడుతుందని అన్నారు. గొర్రెలకు మేకలకు సీజన్ వారిగా వస్తున్న రోగాలకు. ఏ మందులు వాడాలో డైరీలో ముద్రించడం గొర్రెల మేకలకు పెంపకం దారులకు ఉపయోగపడుతుందని. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం డైరీలో ముద్రించడం మంచి పరిణామం అని డిసిపి రవీందర్ అన్నారు.

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించిన గొర్రెల పంపిణీ పథకాన్ని ఈ ప్రభుత్వం నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ రేషియో ఇవ్వాలని, చనిపోయిన గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ కల్పించాలని, 50 ఏళ్లు దాటిన వారికి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని.విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య వేల్పుల రమేష్, పోటు రాజకుమార్, కాసాని పరుశురాములు, కాసాని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను ఆర్జెడి పాఠశాల విద్య కే.సత్యనారాయణ రెడ్డి బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఆ కషిలో టియుటిఎఫ్ ముందుండాలని పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే వారికి నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని ఆ ఉపాధ్యాయులకు నాయకత్వం వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు ఎక్కువ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో నూతన కంటి బాబు హనుమకొండ జిల్లా అధ్యక్షులు దామెర బిక్షపతి జిల్లా కోశాధికారి పల్లకొండ వీర స్వామి జిల్లా కార్యదర్శి హన్మకొండ లింగారావు హసన్‌పర్తి మండలాధ్యక్షులు దేదావత్ జవహర్లాల్, జవహర్, కాజీపేట మండల అధ్యక్షురాలు కొండ్ర మంజుల హనుమకొండ మండల సహా అధ్యక్షులు బొచ్చు దేవానందం తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

నవతెలంగాణ-హసన్‌పర్తి

పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఇతర వాహనాలకు 60శాతం డిస్కౌంట్ ప్రకటించింది.

ఉన్నతమైన ప్రణాళికతోనే ఉత్తమ ఫలితాలు

మండల నోడల్ అధికారి జి లింగారెడ్డి



నవతెలంగాణ-పర్వతగిరి

ఉన్నత మైన ప్రణాళిక తోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మండల నోడల్ అధికారి జి లింగారెడ్డి అన్నారు.మండల కేంద్రం లోని స్థానిక జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో పర్వతగిరి స్కూల్ కాంప్లెక్స్ పరిధి లో బుధవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కామన్ బోర్డ్ పరీక్షల్లో 100 శాతం జీపిఏ సాధన కోసం విషయ నిపుణులచే ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం ఎన్ ఓ జీ.లింగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకుని కష్టపడి చదివితే సులభంగా వుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమేష్,ఆర్ పి లు పాక రమేష్ బాబు,డా.ఎం.భాస్కర్,శాంతి కిరణ్, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

నల్లబెల్లి : పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధులను చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించగా జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఉన్నత పాఠశాల, శనిగరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారులచే ఎంపిక చేయబడిన నిపుణులచే ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని ఎఫ్ ఎల్ ఎన్ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంత, ఉపాధ్యాయులు కిషన్, అనిల్, మోహన్లాల్, మహేష్, అనంతగిరి, రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షల పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు

నెక్కొండ : తెలుగులో మంచి మార్కులు సాధించడానికి ముఖ్యమైన అంశాలను, అభ్యాసాలను తెలుగు రిసోర్స్ పర్సన్ వడ్డేబోయినయినా రమణ విద్యార్థులకు బోధించారు.ఆదర్శ పాఠశాలలో బుధవారం తెలుగు పరీక్షా విధానం పై పలు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి రవి,కోఆర్డినేటర్ మల్లయ్య,నెక్కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఆర్పీలు రమేష్, కిషోర్, వినయ్, సునీల్ పాల్గొన్నారు.

బీసీ కాలనీలో భూ కబ్జాలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధి బీసీ కాలనీలో కొందరు భూకబ్జాలు చేస్తున్నారని కాలనీవాసులు తహశీల్దార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో భూకబ్జాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాత్రికి రాత్రే ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని బీసీ కాలనీ ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన బుల్లికొండ మౌనిక భర్త శ్రీనివాస్ ఇటీవల మరణించాడు. మౌనిక తో పాటు 2007-08 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని బుధవారం సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.10,500 నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు అమ్మ అశోక్, మంద రత్నాకర్, కందగట్ల రాము, బొద్దుల రాజు, కోగిల హరీష్ పాల్గొన్నారు.

3న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 3న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

'నట్టల నివారణ'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

జాతీయ నట్టల నివారణ ఫిబ్రవరి 12వ తారీకు ప్రతి పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని, పిల్లలు తినే ఆహారంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని మేడపల్లి వైద్య అధికారి శశి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, నల్లబెల్లి వైద్య అధికారి ఆచార్య, తహశీల్దార్ బి.రాజేష్, ఎంఈఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ప్రజావేదిక

నవతెలంగాణ-నల్లబెల్లి

నేడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్, ఉపాధి హామీ జిల్లా చైర్మన్ ఆదేశాల అనుసారము మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఏప్రిల్ ఒకటి 2022 నుండి మార్చి 2023 వరకు జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులపై సమీక్ష, జనవరి 2 నుండి 31 వరకు సామాజిక తనిఖీ బృందాలు నిర్వ హించిన కార్యక్రమాలపై నేడు ఉపాధి హామీ ప్రజా వేదిక నిర్వహిం చడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు.

మండలాల్లో సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-దామెర

రాష్ట్రంలో నీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన దిబిఆర్ఎస్ ప్రభుత్వమని దామెర సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి అన్నారు. దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన సర్పంచుల ఆత్మీ య వీడ్కోలు సమావేశానికి సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాల్లోని పనులను చేయించుకుని బిల్లులు రాక రాష్ట్రంలో దాదాపు 70 మంది సర్పంచుల వరకు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. సర్పంచులతో పనులను చేయించుకొని రాసి రంపాన పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వము ఒక నియంతలా వ్యవహరించిందన్నారు. గ్రామాల్లో గౌరవప్రదంగా ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సర్పంచులను ఆ గౌరవ పరిచిందని అందుకే ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. గ్రామాల్లోని నర్సరీలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనాలు, స్మశాన వాటికలు మొదలైన పనులను చేయించుకొని నేటికీ సరైన బిల్లులు రాక తమ పొలాల ను అమ్ముకున్నామని శ్రీరామ్ రెడ్డి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ పనులను కేంద్ర ప్రభుత్వ నిధులు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసి సర్పంచులకు బిల్లులు రాకుండా దారి మళ్ళించిందని అన్నారు .మండలంలో 14 గ్రామాల సర్పంచుల కాను కేవలం మూడు గ్రామాల సర్పంచ్లు మాత్రమే వీడికోలు సమావేశానికి హాజరవ్వడం గమనార్హం ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచుల ఐదు సంవత్సరాల కాలంలో తమతో స్నేహపూర్వకంగా వ్యవహరించారని అన్నారు. అభివద్ది పదంలో ప్రభుత్వం నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఏపీవో శారద, ఏపిఎం ఝాన్సీ, ఎంపీఓ, గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కారో బార్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, పాలక మండలికి సన్మానం

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్ గ్రామ పంచాయ తీ పాలకవర్గా నికి పదవి కాలం ముగియనున్నందున బుధవారం ఏనుగల్ గ్రామ కార్యదర్శి గుగు లోతు యాకూబ్ పాషా, ఎంపి టిసి కొల మల్లయ్య, వ్యవసాయ శాఖ అధికారి రాకేష్ ఆధ్వర్యం లో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్ మాజీ ఉప సర్పంచ్ సతీష్ రావు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.



కల్లెడలో వైస్ ఎంపీపీ సన్మానం

మండలంలోని కల్లెడ గ్రామ పంచాయతీ కార్యాలయం లో బుధవారం సర్పంచ్,పాలక మండలి సభ్యులను పర్వతగిరి వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ శోభ, వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి తదితరులను వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు.

ఆత్మీయ వీడుకోలు



నడికుడ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా జనవరి 31వ తేదీ తో గ్రామ సర్పంచుల గడువు పూర్తవుతున్నందున ఫిబ్రవరి 1 తేదీ నుండి గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుంది. ఈ సందర్భంగా నడికుడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావును అలాగే పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దలు గ్రామ సర్పంచి రవీందర్ రావును, గ్రామ పాలకవర్గాన్ని పూలదం డ వేసి శాలువాతో ఘనంగా సత్కరించి కతజ్ఞతాభివందనాలు తెలిపారు. గ్రామ ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గం అండదండలతో, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సేవే మార్గంగా నడిచానని, నాకు వెన్నంటి ఉండి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ అప్పం చేరాలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, ఉప సర్పంచ్ కిన్నెర మణి, మరియు వార్డు సభ్యులు, జీపి కార్యదర్శి సందీప్, హెచ్‌ఎం.హనుమంతరావు, నీరటి రాములు, నెవరుగొమ్ముల ప్రభాకర్ రావు, వీరమల్ల మల్లారెడ్డి, సంగని వేణు, గోనెల శరత్, ఊర సతీష్ రావు, శ్రీనివాస్ , శ్రీధర్ రావు,బియ్యాల ప్రశాంత్ రావు, దురిశెట్టి రేవంత్, ఎలకంటి రాజు, దుప్పటి మొగిలి, రమేష్ ,గొడిశాల రంజిత్ కుమార్, మామిడి దేవేందర్ ,మొర్రి సంపత్, తాళ్ల రవి, పిడుగు రమేష్, తాళ్ల వంశీ, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు, గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజాసేవలో ...

ధర్మసాగర్ : సర్పంచిగా పదవి కాలం పూర్తయిన, నిరంతరం ప్రజాసేవలో ఉంటానని సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సెక్రెటరీ కార్యదర్శి మహేశ్వర్ ఆధ్వర్యంలో సర్పంచ్ వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో జోహారెడ్డి హాజర య్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతి ప్రజా ప్రతినిధి ఐదు సంవత్సరాలు వారు అందించిన సేవలను ప్రజలు గుర్తిస్తారని అన్నారు. అనంతరం సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ మాట్లాడుతూ ఇప్పటివరకు ధర్మసాగర్ గ్రామ ప్రజలు మండలంలో మరి జిల్లాలో రాష్ట్రస్థాయిలో ఊహించనంత అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగామని అందులో గ్రామ ప్రజలు అత్యంత విశ్వాసంతో నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు గ్రామాభివద్ధికి సహకరించిన ప్రజానీకానికి, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.



అనంతరం కార్యదర్శి సమక్షంలో వార్డు సభ్యులను అంగన్వాడి ఆశా కార్యకర్తలను, మండల మహిళా సమైక్య సభ్యులను, గ్రామపంచాయతీ వార్డు సభ్యులను, కో-ఆప్షన్ సభ్యులను, గ్రామపంచాయతీ స్టీరింగ్ కమిటీ మెంబర్లను శాలువాలతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ లను ఘనంగా పుష్పగుచ్చాలతో శాలలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో జోహార్ రెడ్డి, కారోబార్ చల్ల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డు అరుణ ఇమాన్, ఎంపీటీసీలు వనమాల, బొడ్డు శోభ, ఏపీఎం అనిత, కో ఆప్షన్ కట్యూరి గోపాల్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలకమండలికి సన్మానం



నల్లబెల్లి : గడిచిన ఐదేళ్లు గ్రామాన్ని అనేకవిధాలుగా ఉన్నత స్థితిలోకి తీసుకువచ్చిన సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, ఉప సర్పంచ్ దాసరి లత నాగేశ్వర రావు, వార్డు సభ్యులను మండల కేంద్రంలోని గ్రామపెద్దలు వారు చేసిన సేవలను గుర్తించి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, బత్తిని మల్లయ్య, వేముల రామ్మూర్తి, ఉడుత వీరన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.